# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

26.10.2025
ఆదివారం Surday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 125

పేజీలు : 8
Pages : 8

వెల రూ. 2.00

Published from : Hyderabad
Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.



9119949944
7897222788 - 7897222789



## ఆక్రమిత కాశ్మీర్‌లో మానవహక్కుల ఉల్లంఘన

- పాక్ తీరును ఐరాసలో ఎండగట్టిన భారత్
- ప్రజాస్వామ్యం అనే పదం పాకిస్థాన్‌కు ఎప్పటికీ వింతే..
- వీటిని వెంటనే ఆపాలని డిమాండ్

03



## ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

- వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్
- ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు

02

## సజ్జనార్ ఫొటోతో సైబర్ మోసాలు



02



# వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

## మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు

- రేపు యధావిధిగా కలెక్టర్ల సమక్షంలో డ్రాలు
- ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు
- హైకోర్టు తీర్పుతో ఏర్పాట్లు చేయాలని ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలు
- సిద్ధంగా ఉన్నట్టు ఆయా జిల్లా కలెక్టర్ల వెల్లడి

తెలంగాణలో వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రేపు (సోమవారం) యధావిధిగా మద్యం షాపుల డ్రా ప్రక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనున్నది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం హైకోర్టు విచారణ చేపట్టింది. హైకోర్టు నుంచి మద్యం షాపుల డ్రాకు అనుమతి రావడంతో డ్రా ప్రక్రియ ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు.

**హైదరాబాద్, అక్టోబర్ 25:** తెలంగాణలో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలగిపోయాయి. వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 27న యధావిధిగా మద్యం షాపుల డ్రా ప్రక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనుంది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నా రని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టు ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23వ తేదీ వరకు పెంచారని పిటిషనర్ తరఫు న్యాయవాదాలు హైకోర్టుకు తెలిపారు. 23వ తేదీకి పెంచడం వల్ల ఐదువేలకు పైగా దరఖాస్తులు అదనంగా వచ్చాయని వివరించారు. ఇది తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ మిగతా 2 లో

# త్వరలో 14వేల ఉద్యోగాలు

- అంగన్‌వాడీ టీచర్ హెల్పర్లను నియమిస్తాం
- అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్ట పరుస్తాం
- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లకు నియామక పత్రాలు



త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు.

వివరాలు 3వ పేజీలో



## ఔటర్ వద్ద బోల్తా పడ్డ మరో ట్రావెల్స్ బస్సు

మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా ప్రమాదం 02



02

## చాదర్‌ఘాట్‌లో సెల్‌ఫోన్ స్నాచింగ్

డీసీపీపై దాడికి దిగిన స్నాచర్

కాల్పులు జరపడంతో దొంగకు గాయాలు

## పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తేనే జీతాలు

ఆధార్ లింక్ లేకుండా జీతం లేదు!

వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం



02



## వైద్యురాలి ఆత్మహత్యపై దర్యాప్తు

బీజేపీ ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ ఎదురుదాడి

.. వివరాలు 4లో



## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

- జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి
- లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు
- పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03



## అమరులు..ఉద్యమకారులకు తీరని అన్యాయం

- గత పదేళ్లలో వారికి సరిగా ఉద్యోగాలు ఇవ్వలేదు
- వారిని ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- అంతర్గతంగా తాను కొట్లాడినా న్యాయం జరగలేదు
- జాగృతి జనంబాట ప్రారంభంలో కవిత భావోద్వేగం

03

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అమరుల స్థూపానికి నివాళులర్పించారు.



03


## నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ ప్రచారం

- సొంత పత్రిక, ఛానల్‌లో ప్రసారాలు
- ఎన్నికల అధికారికి కాంగ్రెస్ ఫిర్యాదు

## హ్యామ్ టెండర్లలో 8వేల కోట్ల కుంభకోణం

మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు

03



# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...

2 కరీంనగర్ ఆదివారం 26 అక్టోబర్ 2025


# కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

## ప్రమాదానికి ముందే బైకర్ పడిపోయినట్లు గుర్తింపు

## బైకును తీసే లోపే లాక్కెళ్లిన బస్సు..అంతలోనే ప్రమాదం

## వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు, అక్టోబర్ 25:** తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడిపిన శివశంకర్ అనే యువకుడు కూడా మృతి చెందాడు. అయితే, బైక్‌పై శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రిస్వామిగా పోలీసులు గుర్తించారు. అతన్ని పలు కోణాల్లో ప్రశ్నించి కీలక ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాకు వెల్లడించారు. శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయిన శివశంకర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామి అలియాస్ నానిగా గుర్తించాం. అతన్ని పలు కోణాల్లో విచారించాం. ఎర్రిస్వామి, పల్సర్ బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరూ కలిసి లక్ష్మీపురం గ్రామం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2గంటలకు తుగ్గలికి బయల్దేరారు. మార్గ మధ్యలో అర్ధరాత్రి 2.24 గంటలకు కియాషోరూమ్ సమీపంలోని ఉన్న పెట్రోల్ బంక్ వద్ద రూ.300 పెట్రోల్ పోయించుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి.. రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్డు మధ్యలో పడి ఉన్న శివశంకర్‌ను పక్కకు తీసి, బైక్‌ను తీద్దామనుకునే సరికి అంతలోనే వేగంగా వచ్చిన బస్సు బైక్‌ను ఢీకొని కొద్ది దూరం ఈడ్చు కెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో ఎర్రిస్వామి భయపడి అక్కడి నుంచి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లి పోయాడు. బస్సు ప్రమాద ఘటనపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగిస్తున్నాం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

## వైరల్‌గా మారిన బైకర్ సీసీ టీవీ ఫుటేజ్

**కర్నూలు, అక్టోబరు 25 :** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం ఘటనలో బైకర్ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. బైక్‌ను బస్సు ఢీకొనడం.. కొంత దూరం అలాగే లాక్కెళ్లడంతో బైక్‌లో మంటలు.. ఆ తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతోనే ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్నారు.. అయితే, ఈ బస్సు ప్రమాద ఘటనలో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి.. ఇప్పటికే ప్రమాదానికి గురైన బస్సును నడిపిన డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యను అరెస్ట్ చేశారు.. ఫేక్ సర్టిఫికెట్లతో హెవీ వెహికల్ లైసెన్స్ పొందినట్టు గుర్తించారు.. మరోవైపు.. ఇప్పుడు బైకర్ శివశంకర్ వీడియో వైరల్ అవుతోంది.. ఈ ప్రమాదానికి ముందు స్థానికంగా ఉన్న పెట్రోల్ బంక్‌లోకి బైక్‌పై శివశంకర్ వెళ్లిన వీడియో వైరల్‌గా మారింది.. పెట్రోల్ కొట్టించుకునేందుకు పెట్రోల్ బంక్‌కు వెళ్లాడు శివశంకర్.. అతడితోపాటు మరో యువకుడు బైక్ వెనకాల ఉన్నాడు.. అయితే, తిరిగి పెట్రోల్ బంక్ నుంచి వెళ్లిపోతున్న సమయంలో మాత్రం శివశంకర్ ఒకడే బైక్‌పై ఉన్నాడు. అంతేకాదు. ఆ సమయంలో శివశంకర్ మద్యం మత్తులో ఉన్నట్లుగా దృశ్యాలను చూస్తే అర్థమవుతోంది.. పెట్రోల్ బంక్ నుంచి బైక్‌పై వెళ్తోన్న సమయంలో.. బైక్‌పై ఉన్న శివశంకర్ తూలినట్టు.. ఆ బైక్ కూడా స్కిడ్ అయినట్టు కనిపిస్తోంది.. ఆ తర్వాత బైక్ హైవే మీదకు రావడం.. ఆ తర్వాత ప్రమాదానికి కారణమైనట్టుగా భావిస్తున్నారు.. ఈ ప్రమాదంలో బస్సులో 19 మంది సజీవదహనం కాగా.. శివశంకర్ కూడా ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే..

# ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

## వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్

## ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు

**హైదరాబాద్, అక్టోబర్ 25:** తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని, ఇంగ్లీష్‌లో ఉన్నట్లుగానే మిగతా భాషల్లోనూ ప్రాక్టీకల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ సిలబస్‌లో మార్పులు జరగబోతున్నట్లు తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ మారబోతున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలాజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యూమానిటీస్ స్జబెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు. అలాగే, కొత్త కోర్స్ కోర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ లో ఉన్నట్టు గానే మిగతా లాంగ్వేజెస్ లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇకపై 80 మార్కులు ఎక్స్‌టర్నల్, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా ఉంటాయన్నారు. ల్యాబ్ ప్రాక్టికల్స్ ప్రతి సంవత్సరం 15 మార్కుల చొప్పున నిర్వహించనున్నారు. అంతేకాకుండా, ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు.

# సజ్జన్నార్ ఫొటోతో సైబర్ మోసాలు




**హైదరాబాద్, అక్టోబరు 25: హైదరాబాద్** సీపీ సజ్జనార్ ఫొటోలతో నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సప్‌లో సజ్జనార్ ఫొటో డీపీగా పెట్టుకొని సందేశాలు పంపుతున్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో ఆయన స్పందించారు. ముఖం చూసి మోసపోవద్దంటూ జాగ్రత్తలు చెప్పారు. వాట్సప్‌లో డీపీగా నా ఫొటోపెట్టి, తెలిసిన వాళ్లకు సందేశాలు పంపుతున్నారు. ఇవి నకిలీ ఖాతాలు, పూర్తిగా మోసపూరితమైనవి. ఇలాంటి సందేశాలకు స్పందించవద్దు. ఆ నెంబర్లను బ్లాక్ చేసి రిపోర్టు చేయండి. సైబర్ నేరగాళ్లకు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు. డబ్బులు అడిగితే పంపొద్దని సజ్జనార్ పేర్కొన్నారు. నకిలీ వాట్సప్ ఖాతాల గురించి 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# చాదర్‌ఘాట్‌లో స్నాచింగ్

## డీసీపీపై దాడికి దిగిన స్నాచర్

## కాల్పులు జరపడంతో దొంగకు గాయాలు





**హైదరాబాద్, అక్టోబరు 25:** హైదరాబాద్ మహానగరంలో తాజాగా కాల్పుల కలకలం చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఓ దొంగను పట్టుకునే ప్రయత్నంలో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటనలో సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యపై దొంగ కత్తితో దాడికి యత్నించగా.. డీసీపీ స్వయంగా కాల్పులు జరిపారు. సెల్‌ఫోన్ స్నాచింగ్ చేస్తున్న దొంగను పట్టుకోవడానికి డీసీపీ చైతన్య ప్రయత్నించారు. ఈ సమయంలో ఆ దొంగ డీసీపీ చైతన్యపై కత్తితో దాడికి యత్నించాడు. ఈ తోపులాటలో డీసీపీ గన్‌మ్యాన్ కిందపడటంతో, డీసీపీ చైతన్య వెంటనే గన్‌మ్యాన్ వద్ద ఉన్న ఆయుధాన్ని తీసుకొని సెల్‌ఫోన్ స్నాచర్‌పై కాల్పులు జరిపారు. డీసీపీ చైతన్య ఆ దొంగపై రెండు రౌండ్ల పాటు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక దొంగకు గాయాలు కావడంతో వెంటనే అతడిని నాంపల్లి ఆసుపత్రికి తరలించారు. మరొకరు తప్పించుకున్నారు. ఈ ఘటనలో డీసీపీతో పాటు మిగతా సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటన ప్రస్తుతం హైదరాబాద్ లో తీవ్ర కలకలంగా మారింది.

# ఇన్‌ఫార్మర్ల నెపంతో యువకుల హత్య

**రాయ్‌పూర్,అక్టోబరు25:** ఓవైపు లొంగుబాట్లు మరోవైపు, మావోల ఏరివేత జరగుతున్నా వారు తమ ఉనికి చాటుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. స్థానికుల్లో భయాందోళన సృష్టిస్తున్నారు. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరి వ్యక్తులను మావోయిస్టులు దారుణంగా హత్య చేశారు. శుక్రవారం రాత్రి ఉసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నేల కాంకేర్ గ్రామానికి చెందిన రవి కట్టం (25), తిరుపతి సోడి (38) లను ఎత్తుకెళ్లిన మావోయిస్టులు..ప్రజాకోర్టు నిర్వహించి హత్య చేశారు. వీరు పోలీస్ ఇన్‌ఫార్మర్లుగా పనిచేస్తున్నారని, అందుకే హతమార్చామని చెప్పారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోలు లొంగిపోవాలని, హింసకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

# వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

## మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు

## 27న యధావిధిగా కలెక్టర్ల సమక్షంలో డ్రాలు

## ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు




**హైదరాబాద్, అక్టోబర్ 25:** తెలంగాణలో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలగిపోయాయి. వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 27న యధావిధిగా మద్యం షాపుల డ్రా ప్రక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనుంది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23వ తేదీ వరకు పెంచారని పిటిషనర్ తరఫు న్యాయవాదాలు హైకోర్టుకు తెలిపారు. 23వ తేదీకి పెంచడం వల్ల ఐదువేలకు పైగా దరఖాస్తులు అదనంగా వచ్చాయని వివరించారు. ఇది తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఆర్టికల్ 12 (5) ప్రకారం గడువు పెంచడానికి అవకాశం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వివరించారు. ఈ నెల 23న జరగాల్సిన లక్కీ డ్రాను కూడా 27వ తేదీకి పొడిగించారని తెలిపారు. ప్రభుత్వం తరుపున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. గడువు పెంచడం అనేది తెలంగాణ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయమని తెలిపారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వ వాదనలతో ఏకీభవించింది. ఈ మేరకు మద్యం దుకాణాల డ్రా పక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. హైకోర్టు నుంచి మద్యం షాపుల డ్రాకు అనుమతి రావడంతో డ్రా పక్రియ ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు 27న మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు మద్యం షాపుల డ్రా ప్రకియ నిర్వహించనున్నారు. కాగా, తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా పద్దతిలో ఎంపిక చేసి లైసెన్స్‌లు జారీ చేయనున్నారు. డ్రా ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం షాపుల కోసం భారీ స్థాయిలో 95,137 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాల వారీగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారులు, ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా మద్యం షాపుల డ్రా పక్రియ కొనసాగనుంది. ఈ డ్రా ద్వారా కొత్త లైసెన్స్‌దారుల ఎంపిక జరగనుంది. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు, కోమురం భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేటలో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగిరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహబూబాబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.

# ఔటర్ వద్ద బోల్తా పడ్డ మరో ట్రావెల్స్ బస్సు



**హైదరాబాద్, అక్టోబరు 25:** హైదరాబాద్‌లో మరో ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడగా, ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా నియో గో ట్రావెల్స్ బస్సు ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి సర్వీస్ రోడ్డుపై నుంచి కిందకు దిగుతుండగా బోల్తా పడింది. అయితే, పఠాన్‌చెరువు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి, పెద్ద అంబర్‌పేట్ వద్ద కిందికి దిగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇక, ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు, ఔటర్ రింగ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

# వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం

## పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తేనే జీతాల చెల్లింపు

**హైదరాబాద్,అక్టోబర్25 :** తెలంగాణలో ఉద్యోగుల వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ నిర్ణయానికి అనుగుణంగా ఉద్యోగులు, సిబ్బంది కచ్చితంగా ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)కు ఆధార్ లింక్ చేయాల్సిందేనని ఆదేశించింది. ఈ అర్ధరాత్రి వరకు అందరూ ఆధార్ లింక్ చేయాలని స్పష్టం చేసింది. లేదంటే వేతనాలు నిలిచిపోతాయని స్పష్టం చేసింది. అన్ని శాఖల్లో కలిపి శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు మొత్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హోదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెల 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ లో నమోదు చేయాలని గత నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా నమోదు చేయలేదు. ఈ క్రమంలో వివరాలివ్వనివారి జీతాల బిల్లులు ఈ నెలలో ఆమోదించేది లేదని ఆర్థికశాఖ హెచ్చరించింది. ఉద్యోగుల సమగ్ర వివరాలన్నీ లేకపోవడంతో కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నాయి. కొన్ని కార్యాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్లతో వేతనాలు డ్రా చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పేరు, ఆధార్, సెల్ నంబర్లతో పోల్చిచూస్తే ఎంత మంది ఉద్యోగులు ఉన్నారనే స్పష్టమైన వివరాలు అందుతాయని భావించి వివరాలు పంపాలని కోరగా పలు కార్యాలయాలు స్పందించడం లేదు. ఈ క్రమంలో మరోమారు ఆర్థిక శాఖ గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 26 అక్టోబర్ 2025 కరీంనగర్


# అమరులు..ఉద్యమకారులకు తీరని అన్యాయం

- గత పదేళ్లలో వారికి సరిగా ఉద్యోగాలు ఇవ్వలేదు
- వారిని ఆదుకోవడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- అంతర్గతంగా తాను కొట్లాడినా న్యాయం జరగలేదు
- జాగృతి జనంబాట ప్రారంభంలో కవిత భావోద్వేగం



**హైదరాబాద్, అక్టోబర్ 25:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అమరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యమకారుల కోసం పోరాడలేకపోయామని, అమరవీరుల కుటుంబాలకు అనుకున్నంత న్యాయం చేయలేకపోయామని భావోద్వేగానికి లోనయ్యారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరాడనందుకు బహిరంగ క్షమాపణ చెప్పారు. కాగా, కవిత శనివారం నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమం నిర్వహించనున్నారు. వరుసగా 4 నెలలపాటు ప్రజలతో ఉండేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. నిజామాబాద్ నుంచి జనంబాట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీని పెట్టేందుకు కూడా సిద్ధమని కవిత ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కవిత శనివారం 'జాగృతి జనం బాట' పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటనను ప్రారంభించారు. ఈ యాత్రకు ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, అనంతరం మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరిస్తూ, వారికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1,200 మంది ప్రాణ త్యాగం చేశారని, కానీ అధికారంలోకి వచ్చాక వారి కుటుంబాలకు అనుకున్నంత మేర న్యాయం చేయలేకపోయామని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 500 మంది అమరవీరుల కుటుంబాలకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వగలిగాం. ఉద్యమకారులకు కొన్నిచోట్ల రాజకీయంగా నామమాత్రపు పదవులు దక్కాయి కానీ, వారికి జరగాల్సినంత న్యాయం జరగలేదు. ఎంపిగా ఉన్నప్పుడు పార్టీ అంతర్గత వేదికలపై ఈ విషయం ప్రస్తావించినా, వారి కోసం గట్టిగా కొట్లాడలేకపోయాను. అందుకే ఇప్పుడు బహిరంగంగా క్షమాపణ చెబుతున్నానని కవిత అన్నారు. అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకపోతే రాబోయే ప్రభుత్వంతోనైనా ఇప్పించి తీరుతామని ఆమె హామీ ఇచ్చారు. 'సామాజిక తెలంగాణ' సాధనే లక్ష్యంగా తాను 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నానని? సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కే వరకు తన పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. ' తెలంగాణ తల్లి విగ్రహం చేతిలోంచి బతుకమ్మను తీసేశారు. తిరిగి తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను పెట్టే వరకు పోరాడదాం ' అని పిలుపునిచ్చారు. పాత మనస్పర్థలను పక్కనపెట్టి జాగృతి మాజీ సభ్యులందరూ తిరిగి కలిసి రావాలని, సామాజిక తెలంగాణ కోసం ఐక్యంగా పోరాడాలని కవిత పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

- జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి
- లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు
- పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబరు 25:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదూగాళ్లు అని దెప్పిపొడిచారు. అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. మహిళలకు రూ. 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి. ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.

# ఆక్రమిత కాశ్మీర్‌లో మానవహక్కుల ఉల్లంఘన

## పాక్ తీరును ఐరాసలో ఎండగట్టిన భారత్

**న్యూఢిల్లీ,అక్టోబర్25:** ప్రజాస్వామ్యం అనే పదం పాకిస్థాన్ కు ఎప్పటికీ వింతేనని భారత్ దుయ్యబట్టింది. అక్కడ ఏనాడు ఇది కనిపించదన్నారు. అలాగే ఆ దేశం చట్టవిరుద్ధంగా ఆక్రమించిన ప్రాంతాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై భారత్ ఆందోళన వ్యక్తంచేసింది. వీటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఆ దేశ సైన్యం ఆక్రమణ, అణచివేత, వనరులను చట్టవిరుద్ధంగా వినియోగించడం వంటి వాటిపై అక్కడి ప్రజలు తిరుగుబాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలను అంతం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించు కుంటున్నారని తెలిపారు. ఇది పాక్‌కు ఎప్పటికీ మింగుడుపడని విషయమని ఎద్దేవా చేశారు. ఇక, భారత్ వసుదైవ కుటుంబకం అని అన్నారు. ప్రపంచం మొత్తాన్ని ఒకే కుటుంబంగా చూడటం, అందరికీ న్యాయం, గౌరవం కోసం తన గొంతుకను వినిపిస్తోందన్నారు. ఈ సందర్భంగా రెండో ప్రపంచయుద్ధం తర్వాత అంతర్జాతీయ శాంతి, భద్రతకు ఆశాకిరణంగా యూఎన్ స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. వలస రాజ్యాల నిర్మూలనకు సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు.







# త్వరలో 14వేల ఉద్యోగాలు

## అంగన్‌వాడీ టీచర్ హెల్పర్లను నియమిస్తాం.. ● కేంద్రాలను పటిష్ట పరుస్తాం

## మంత్రి సీతక్క గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లకు నియామక పత్రాలు

**హైదరాబాద్, అక్టోబర్ 25:** త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణం పోశారని నొక్కిచెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలని శనివారం మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో మంత్రి సీతక్క ముచ్చటించారు. ఈరోజు 181 మంది సూపర్‌వైజర్లుగా నియామక పత్రాలు అందుకున్నారని చెప్పుకొచ్చారు. వేల మందితో పోటీపడి మీరు ఈ కొలువులు సాధించారని తెలిపారు. మీ నిరీక్షణలు ఫలించాయని అన్నారు. మీ ఉద్యోగ కలలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని ఉద్ఘాటించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడా చిన్న లోపం లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత మీదే. నియామక పత్రాలు అందుకొని ఈరోజు నుంచి మీరు మహిళా శిశు సంక్షేమ శాఖలో సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్నారు. మీ ఉద్యోగ బాధ్యతల్లో ఇది ప్రాథమిక దశ... ఎలాంటి తప్పటడుగులు వేయొద్దు. పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. తెలంగాణలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో సూపర్‌వైజర్లు కీలక పాత్ర పోషించాలి. మెరుగైన, బలమైన తెలంగాణ నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి. అంగన్వాడీ చిన్నారులపై కేవలం సానుభూతి ఉంటే సరిపోదు. అంగన్వాడీ సిబ్బందికి ఎన్నో రకాల ప్రయోజనాలు కల్పిస్తున్నాం' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.




# హ్యామ్ టెండర్లలో 8వేల కోట్ల కుంభకోణం

## మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు

**హైదరాబాద్, అక్టోబర్ 25 :** ఇందిరమ్మ రాజ్యంలో రోజుకో అవినీతి, పూటకో కుంభకోణం బయటపడుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, డాక్టర్ కే. సంజయ్, పార్టీ నేతలు ఆయాచితం శ్రీధర్, కే. కిషోర్ గౌడ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మద్యం సీసాల హోలోగ్రాం కుంభకోణంలో సీఎం, మంత్రి మధ్య తలెత్తిన వివాదంలో అధికారిని బలి చేశారని మండిపడ్డారు. అవినీతి, ముడుపుల మీద మంత్రులు రోజూ కొట్లాడుకుంటున్నారని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యమంటే కుంభకోణాల నిలయం, అవినీతి మయంగా మారిందన్నారు. తెలంగాణలో రోడ్లకు మహర్దశ అని మంత్రులు అంటున్నారని, రూ.27 వేల కోట్లతో రోడ్లు వేయబోతున్నామని మంత్రులు చెప్పారని, ఇందులో వేల కోట్ల కుంభకోణం ఉందని ఆరోపించారు. హ్యామ్ కాదు.. అది ఒక పెద్ద స్కామ్ అని, రోడ్డు బాగుచేసే ముసుగులో దోపిడీకి రంగం సిద్ధమైందన్నారు. 'హైబ్రిడ్ అన్యుటీ మోడ్ (హ్యామ్ ) టెండర్లలో రూ.8 వేల కోట్ల కుంభకోణం జరిగింది. హ్యామ్‌లో కిలోమీటర్‌కు 85 శాతం అంచనా వ్యయం పెంచారు. రూ.9 వేల కోట్లతో పూర్తయ్యే రోడ్లకు రూ.17 వేల కోట్లకు టెండర్లు పిలిచారు. ఇందులో రూ.8 వేల కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం లూటీ చేస్తున్నది. సీఆర్ఎఫ్ కింద కిలోమీటర్‌కు రూ.కోటి 75 లక్షలు ఖర్చు అవుతుంది. హ్యామ్ కింద ఇచ్చిన టెండర్లలో కిలోమీటర్‌కు రూ.3కోట్ల 30 లక్షల వ్యయం అవుతుంది. సీఆర్ఎఫ్ కింద ఇచ్చిన రోడ్ల పనుల టెండర్ల జీవో, హ్యామ్ జీవో కేవలం పది రోజుల తేడాలో వచ్చాయి. మొత్తం మీద హ్యామ్ మోడల్ ప్రజల మీద పెను భారం మోపేదిగా ఉంది. ఈ టెండర్లను తక్షణమే రద్దు చేయాలి. హ్యామ్ రోడ్లలో పాలుపంచుకుంటున్న ఇంజినీర్లు, అధికారులు, బడా కాంట్రాక్టర్లు ప్రభుత్వ దోపిడీలో భాగస్వామ్యం కావద్దని మనవి. ఇందులో పెద్ద అవినీతి జరుగుతున్నందున కేంద్ర దర్యాప్తు సంస్థలు తక్షణమే జోక్యం చేసుకోవాలి. ఇద్దరు కేంద్రమంత్రులు రాష్ట్రం నుంచి ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా హ్యామ్ టెండర్లపై సీబీఐ దర్యాప్తు చేయించాలి. దోచుకునే విషయంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ అయ్యింది. ఢిల్లీకి మాటి మాటికీ సీఎం వెళ్లేది తన అవినీతి నుంచి కాపాడుకునేందుకే. పనులు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వరు కానీ హ్యామ్ కింద మొబిలైజేషన్ అడ్వాన్సులు ఎలా చేస్తారు?. హ్యామ్ రోడ్ల నిబంధనలు చిన్న కాంట్రాక్టర్లకు హాని చేసే విధంగా ఉన్నాయ్. రూ.8 వేల కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేసే విధంగా ఉన్న హామ్ రోడ్ల టెండర్లపై ప్రతి వేదిక మీద మా గొంతు ఎత్తుతాం' అని చెప్పారు.

# నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ ప్రచారం

## సొంత పత్రిక, ఛానల్‌లో విచ్చలవిడి ప్రసారాలు

**హైదరాబాద్, అక్టోబర్ 25:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. నామినేషన్ల పక్రియ ముగియగా.. ఇప్పుడు ప్రచార పర్వం ఊపందు కుంది. నియోజకవర్గ పరిధిలో అధికార బీఆర్ఎస్.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. అయితే, బీఆర్ఎస్ ప్రచారం పర్వంపై కాంగ్రెస్ ఈసీని ఆశ్రయించింది. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ ఈసీకి ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలోనే టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వీ. కర్ణన్‌ను కలిశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రిక, మీడియాలో విచ్చలవిడిగా ప్రసారాలు చేస్తోందని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సామా రామ్మోహన్ రెడ్డి.. నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రికల్లో విచ్చలవిడిగా ప్రచురిస్తున్న తప్పుడు వార్తలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమావళి ఉల్లంఘన కింద పరిగణిస్తూ ఇవన్నీ కూడా బీఆర్ఎస్ అభ్యర్థి ఖర్చుల కింద పరిగణించాలని ఫిర్యాదు చేశామన్నారు. మరే ఇతర పార్టీలకు సంభందించిన వార్తా కథనాలను బిఆర్ఎస్ పార్టీ అనుబంధ ప్రసార సాధనాల్లో ప్రచురించటం లేదన్నారు. కనీసం మీడియా విలువలను ఏమాత్రం పాటించకుండా నిస్సిగ్గుగా ఆ పత్రికలు వ్యవహరించటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు సామ. తమ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని ఉల్లంఘనలకు పాలుపడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పట్ల తగు చర్య తీసుకోవాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరామన్నారు.

# చిరు అనుమతి లేకుండా ఫొటోలు పేర్లు వాడరాదు

**హైదరాబాద్, అక్టోబరు 25:** అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఎఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ప్రతిష్ట దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించవద్దని హెచ్చరించింది. మార్ఫింగ్ చేసిన డిజిటల్ వేదికలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఇలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది. తాజాగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కలిసినప్పుడు ఇదే విషయమై చిరంజీవి ఫిర్యాదు చేశారు. దీనిని సమర్థంగా అమలులోకి తీసుకురావడానికి న్యాయ నిపుణుల సలహాలు కోరారు. ఇటువంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంలో కృషి చేసిన అడ్వకేట్ ఎస్ నాగేశ్‌రెడ్డి, ఆయన బృందానికి చిరు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## సంపాదకీయం




# బీహార్‌లో వేడెక్కుతున్న రాజకీయం!

బీహార్ శాసనసభ ఎన్నికల వేళ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఆర్‌జెడి పరిపాలన నాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ ఘాటుగానే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో బీహార్‌కు ఒరిగిందేమిటని నిలదీశారు. ఇకపోతే ఇక్కడ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ మహాఠట్‌బంధన్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అయితే కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. అందుకే పలుచోట్ల పరస్పర పోటీకి దిగారు. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్‌జెడి ముందుకు వెళుతోంది. ఇవే అంశాలను ఎన్‌డిఎ ఎత్తిచూపు తోంది. వారిమధ్యన పొత్తులే సరిగా లేవని, అది మహాగట్‌బంధన్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందన్నది కూడా ముఖ్యం. పికె కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఈ రెండు కూటములను నిలవరించి ముందుకు రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. బీహార్‌లో గత దశాబ్దంన్నర పాలనా కాలంలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్–నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహాఘట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. నితీశ్‌ను నమ్మినట్‌ఉ కనిపిస్తున్నా..ఎప్పుడైనా మింగేందుకు సిద్దంగా ఉంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తే నితీశ్‌ను పక్కన పెట్టడం ఖాయమని తెలుస్తోంది. బిజెపి రాజీకయంగా వేసే ఎత్తుగడలు పలు రాష్టాల్లో్ర ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. ఇకపోతే ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. అయితే ఆర్‌జెడి గత పాపాలు వెన్నాడుతున్నాయి. లాలూ హయాంలో జరిగిన కుంభకోణాలు ఎన్నో ఉన్నాయి. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో

**ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది.**

బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది. మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహ పూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయని విపక్ష కాంగ్రెస్ భావిస్తోంది. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఈసారి బీహార్‌లో ఎవరికీ అనుకూలంగా పరిస్థితి లేదు. అలాగే ఎవరిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారో కూడా చెప్పలేక పోతున్నారు. ఈ దలు రేపటి ఎన్నికల్లో ప్రజలు ఎవరివైపు అన్నది వేచిచూడాలి.

# వైద్యురాలి ఆత్మహత్యపై దర్యాప్తు

- తొలుత ఫిర్యాదుపై ఎందుకు స్పందించలేదు
- బీజేపీ ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ ఎదురుదాడి





**ముంబై, అక్టోబర్ 25:** మహారాష్ట్రలో ఓ మహిళా వైద్యురాలి (26) ఆత్మహత్య సంచలనంగా మారింది. సతారా జిల్లా ఆస్పత్రిలోనే వైద్యురాలు ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు ముందు నాలుగు పేజీల సూసైడ్ నోట్ రాసిపెట్టింది. ఎస్ఐ గోపాల్ బద్నే తనను శారీరకంగా, మానసికంగా వేధించాడని ఆరోపించింది. ఐదు నెలల్లో పలుమార్లు తనపై అత్యాచారం చేశాడని ఆరోపించింది. అతడి వేధింపుల వల్లే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలిపింది. పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలు వాపోయింది. ఇక సూసైడ్ నోట్‌లో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓ ఎంపీ, అతడి సహాయకుల నుంచి తీవ్రమైన బెదిరింపులు వచ్చాయని ఆరోపించింది. ఇక వైద్య పరీక్షలకు తీసుకురాకుండానే నిందితులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలంటూ పోలీసులు పదేపదే తనపై ఒత్తిడి తెచ్చారని తెలిపింది. అందుకు నిరాకరించడంతో ఎస్ఐ గోపాల్ బద్నేతో పాటు మరికొందరు పోలీసు అధికారులు తనను వేధింపులకు గురిచేశారని ఆరోపించింది. ఇక ఎస్ఐ గోపాల్ బద్నే తనపై ఐదు నెలలుగా అత్యాచారం చేస్తున్నాడని.. పైగా మానసికంగా, శారీరకంగా హింసించాడని వాపోయింది. ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్‌పై కూడా ఇవే రకమైన ఆరోపణలు వైద్యురాలు చేసింది. సూసైడ్ నోట్ ఆధారంగా ఎస్ఐ గోపాల్ బద్నే, ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే విచారణలో ఎస్ఐ గోపాల్ బద్నే-వైద్యురాలు బంధువులేనని తేలింది. బంధువు ముసుగులో ఎస్ఐ.. వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం పొలిటికల్ టర్న్ తీసుకుంది. బీజేపీ కూటమి ప్రభుత్వం నిందితులను కాపాడుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నామ్‌దేవ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో కీలక పోస్టు పెట్టారు. రక్షించాల్సి పోలీసులే.. వైద్యురాలిపై వేధింపులకు పాల్పడటాన్ని తప్పుబట్టారు. తొలుత ఆమె పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం పదేపదే పోలీసులను రక్షిస్తోందని.. అందుకే దురాగతాలు పెరిగిపోయాయని విమర్శించారు. ఆరోపణలను బీజేపీ నాయకురాలు చిత్ర వాఘ్ ఖండించారు. ఇది సంఘటన దురదృష్టకరమని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని హామీ ఇచ్చారు.

### ఇంటి యజమాని కొడుకు అరెస్ట్

వైద్యురాలి ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుల్లో ఒకడైన ప్రశాంత్ బంకర్‌ను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. డాక్టర్ అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని కుమారుడే ఈ ప్రశాంత్ బంకర్. అరెస్ట్ అనంతరం అతడిని వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ఇంటి యజమాని కొడుకు ప్రశాంత్ బంకర్ తనను మానసికంగా తీవ్ర వేధింపులకు గురిచేశాడని ఆమె పేర్కొన్నారు. అద్దె గదిని ఖాళీ చేయాలంటూ పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డాడు. డాక్టర్ ఆరోపణలు చేసిన పోలీసు అధికారులతో ప్రశాంత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని దర్యాప్తులో తేలింది.

### తప్పుడు రిపోర్టుల కోసం ఒత్తిడి

మృతురాలి కుటుంబ సభ్యులు సంచలన ఆరోపణలు చేస్తున్నారు. తప్పుడు పోస్ట్‌మార్టం నివేదికలు తయారు చేయాలని ఆమెపై రాజకీయ, పోలీసు ఒత్తిళ్లు వచ్చాయని వారు ఆరోపించారు. "గత ఏడాది నుంచి ఆమెపై తీవ్రమైన పోలీసు, రాజకీయ ఒత్తిడి ఉంది. తప్పుడు పోస్ట్‌మార్టం రిపోర్టులు ఇవ్వాలని ఆమెను బలవంతం చేశారు. ఈ విషయంపై ఆమె డీసీపీకి ఫిర్యాదు చేస్తూ లేఖ రాసినా ఎవరూ పట్టించుకోలేదు. ఆమెకు న్యాయం జరగాలి" అని ఆమె బంధువు ఒకరు ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్ బంకర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, పరారీలో ఉన్న పీఎస్ఐ గోపాల్ బదానే కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశారు.

# బీహార్‌లో ఎన్నికల కోలాహలం

## మరోవైపు ఛత్ పూజా సందడి





**పాట్నా, అక్టోబరు 25:** బీహార్‌లో ప్రస్తుతం ఓట్ల పండుగ జరుగుతోంది. తాజాగా ఓట్ల పండుగతో పాటు తరతరాలుగా ఆచారంగా వస్తున్న ఛత్ ఫెస్టివల్ కూడా వచ్చేసింది. దీంతో రాష్ట్రమంతటా సందడి.. సందడి వాతావరణం.. కోలాహలం కనిపిస్తోంది. 4 రోజుల పాటు ఛత్ పండుగ జరగనుంది. శనివారం ప్రారంభం కావడంతో సందడి నెలకొంది. ఈ పండుగ కోసం రాష్ట్రం బయట ఎక్కడున్నా సరే సొంత గ్రామాలకు వచ్చేస్తారు. అంత ఉత్సాహంగా.. ఆనందంగా ఈ పండుగను జరుపుకుంటారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి నితీష్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఛత్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఛత్ పండుగను దీపావళి తర్వాత 6 రోజులకు జరుపుకుంటారు. ఈ పండుగను 'సూర్య షష్టి వ్రతం'గా పిలుస్తారు. మూడు రాత్రులు–నాలుగు పగళ్లు ఆచరాలు పాటిస్తారు. ఎంతో భక్తితో ఉపవాసం ఉండి.. పవిత్ర సాన్నం చేసి సూర్య నమస్కారాలు చేస్తారు. వ్యక్తిగత కోరికలు నెరవేర్చాలని కోరుతూ సూర్యుడికి ప్రార్థనలు చేస్తారు. అందుకే ఈ పండుగను 'సూర్య షష్టి వ్రతం'గా పిలుస్తారు. ఇక భక్తులంతా ఒకేలాటి ప్రసాదాలు, నైవేద్యాలు సిద్ధం చేసుకుంటారు. ఛత్ పండుగలో స్వచ్ఛత, భక్తి, సాంస్కృతి గొప్పతనాన్ని సూచిస్తాయి. ఛత్ పండుగ అనేది అత్యంత పర్యావరణ అనుకూల మత పరమైన పండుగుల్లో ఒకటిగా పర్యావరణవేత్తలు అభివర్ణిస్తారు. ఛత్ పూజను సూర్య దేవుడికి అంకితం చేస్తారు. ఛత్ మాతను కూడా పూజిస్తారు. పిల్లలకు అనారోగ్యాలు, వ్యాధుల నుంచి రక్షణ, దీర్ఘయుష్షుతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం. అక్టోబర్ 25 నుంచి 28 వరకు నాలుగు రోజుల పాటు చాలా భక్తితో నిర్వహిస్తారు. ఈ పండుగను మహిళలే కాకుండా.. పురుషులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో చేపడతారు. ఉదయం సూర్య భగవానుని పూజించిన తర్వాత రాత్రిపూట ఛత్ పాటలు పాడతారు. అంతేకాకుండా వ్రత కథను చదువుతారు. ప్రతి రోజు ఉదయం 5–7 చెరుకు కర్రలను కలిపి ఒక మండపాన్ని ఏర్పాటు చేస్తారు. దాని కింద 12–24 దీపాలు వెలిగించి తేకువాతో పాటు సీజనల్‌లో వచ్చే పండ్లను సమర్పిస్తారు. మరుసటి రోజు ఉదయం 3–4 గంటల మధ్యే ఈ ఆచారాన్ని పూర్తి చేసేస్తారు. అనంతరం సూర్యుడు ఉదయించగానే సూర్య నమస్కారాలు చేసి వ్యక్తిగత కోరికలను తీర్చాలని ప్రార్థిస్తారు. అనంతరం నైవేద్యాలను అంకితం చేస్తారు. ప్రతి రోజున నది ఒడ్డునే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు.



# హైదరాబాద్‌లో మారిన వాతావరణం

## పులచోట్ల దంచికొట్టిన వర్షంతో జలమయం



**హైదరాబాద్, అక్టోబరు 25:** భాగ్యనగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం

కాస్త ఎండగా ఉన్నా, అంతలోనే ఆకాశం మేఘావృతం కావడంతో ఉన్నట్టుండి వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. బోరబండ, రెహమాత్ నగర్, యూసఫ్ గూడా, ఎర్రగడ్డ ప్రాంతాలలో వర్షం కురిసింది. అలాగే, కోఠి, బషీర్ బాగ్, హిమాయత్ నగర్ పరిసర ప్రాంతాలలో మోస్తారు వర్షపాతం నమోదైంది. అలాగే నగరంలోని ప్రధాన ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గం, హఫీజ్‌పేట్‌లో భారీ వర్షం పడింది. మియాపూర్, చందానగర్, బీహెచ్‌ఈఎల్, మదినగూడ, నిజాంపేట్, బాచుపల్లి, దుండిగల్, మల్లంపేట ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున వర్షం కురిసింది. దీంతో రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇక పలు ప్రాంతాలలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. అల్ప పీడనం కారణంగా నగరంలో ఒకటి లేదా రెండు రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మరోమారు స్వల్పంగా పెరిగిన బంగారం ధర



**హైదరాబాద్, అక్టోబర్ 25:** ఆల్ టైమ్ రికార్డ్ స్థాయిల నుంచి క్రమంగా దిగి వస్తున్న బంగారం ధర శనివారం ట్రేడింగ్‌లో స్వల్పంగా పెరిగింది. దీపావళి తర్వాత బంగారం ధర భారీగా తగ్గిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా కూడా పసిడి ధరలు క్రమంగా దిగివచ్చాయి. అయితే శనివారం ట్రేడింగ్‌లో మాత్రం బంగారం స్వల్ప పెరుగులను నమోదు చేసింది. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 25, 620కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 125 రూపాయల మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 15, 150కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 115 రూపాయల మేర పెరుగుదల నమోదు చేసింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 25, 770కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 15, 300కి చేరుకుంది.


# కర్నూలు బస్సు ప్రమాదంతో అప్రమత్తం

## ఆర్టీఏ అధికారుల విస్తృత దాడులు ● ప్రైవేట్ ప్రయాణానికి దూరంగా ప్రజలు




**హైదరాబాద్, అక్టోబర్ 25:** కర్నూల్ బస్సు ప్రమాదం తరువాత ఆర్టీఏ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు అధికారులు. నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు.. 8 బస్సులను సీజ్ చేశారు. మరోవైపు కర్నూల్ ప్రమాదం తరువాత ప్రైవేటు బస్సుల యాజమాన్యాల్లో కూడా చలనం వచ్చినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ లేని బస్సులను పెద్ద ఎత్తున నిలిపివేస్తున్న పరిస్థితి. ముందుగా బుక్ చేసిన టికెట్లను కూడా ప్రైవేటు ట్రావెల్స్ రద్దు చేస్తున్నాయి. వీకెండ్ కావడంతో ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణికులు భారీగా బుకింగ్ చేసుకున్నారు. అయితే ఫిట్‌నెస్ లేని బస్సులు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై ఆర్టీఏ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భారీగా బస్సులను యాజమాన్యాలు నిలిపివేస్తున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బెంగళూరులో కూడా ఆర్టీఏ అధికారులు భారీగా బస్సులను సీజ్ చేస్తున్నారు. తెలంగాణలో వారం రోజులు పాటు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగనున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు పెద్ద ఎత్తున బుకింగ్‌లను రద్దు చేయడంతో ఆర్టీసీకి గిరాకీ పెరిగింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం 26 అక్టోబర్ 2025
కరీంనగర్

## 'సుప్రభాతం'తో మొదలు..

'కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తతే..' అంటూ తెల్లవారు జామునే వినిపించే 'శ్రీనివాసుడి' సుప్రభాతంతో మొదలవుతుంది ప్రతీ ఒక్కరి దినచర్య.! అంతటి 'మహత్యం.. పవిత్రత' కలిగి ఉంది 'శ్రీనివాసుడి' నామ ధేయం. 'శ్రీ' అంటే 'లక్ష్మీ'.. 'నివాస్' అంటే నివాసముండడం. లక్ష్మీదేవి హృదయంలో నివాసముండేవాడని అర్థం.! సాక్షాత్తు విష్ణుమూర్తియే.. అలిగి 'పద్మావతి' రూపంలో భూలోకానికి వచ్చిన లక్ష్మీ దేవిని తిరిగి మెప్పించుకుని.. ఒప్పించుకుని.. కుబేరుడి వద్ద అప్పు తీసుకుని మరీ అంగరంగ వైభవంగా వివాహం చేసుకుంటాడు 'శ్రీనివాసుడు'.! ఇప్పటికీ ప్రతీ భక్తుడు ఆయనను దర్శించుకుని ఆ పెళ్లికైన అప్పుకు 'వడ్డీ'ని కానుకలు.. ముడుపుల రూపంలో కడుతూనే ఉన్నారు.'శ్రీనివాస్' అంటే.? అంత పవిత్రత.!

# నమస్తే.. శీనన్నా!



## శ్రీ 'శ్రీనివాసుల కలయిక'ను.. చూతము రారండి!

### నేడు కరీంనగర్‌లో 'హలో.. శ్రీనివాస్.! ఛలో కరీంనగర్'

'శ్రీనివాసుల- కలయిక' ద్వారా 'ప్రపంచ రికార్డు' నెలకొల్పే యత్నం

'తలసేమియా' బాధిత పిల్లలకు 'మెగా రక్తదాన శిబిరం'

శ్రీనివాస నామ ధేయ పవిత్రతను 'ప్రపంచానికి చాటి చెప్పే మహా సంకల్పానికి శ్రీకారం

దేవ దేవుడు 'శ్రీనివాసుడి'ని మొదలుకొని ఆ 'పేరిట' ఉన్న ఎందరో మహానుభావులు, సెలబ్రిటీలు, సినిమాల' గురించి 'నేటి సాక్షి' ప్రత్యేక కథనం

## చిన్నప్పటి ముచ్చట్లలోనూ..

శ్రీనివాస్ పేరుగల వాళ్లు 80-90 దశకాల్లో అందరికీ గుర్తుండే ఉంటుంది.! అప్పటి పిల్లలు 'శీనూ శీనూ సిగిరెట్టు.. శీనిగాని పెండ్లాం బిస్కెట్టు..' అంటూ ఆట పట్టించుకునే వారు.! గత ఐదేళ్ల క్రితం 'క్రియేటివ్ థింక్స్' అనే యూట్యూబ్ ఛానెల్ ఓనర్ శ్రీ అనే అతను 'జున్నూ-శ్రీను'తో .. 'అరేయ్ శీనుగా.. అన్నం తిన్నవారా.? అంటే ఏం కూరా.? ..హా.. కోడిగుడ్ల కూరా.! అంటూ ఓ చిన్న వీడియో తెగ వైరలైంది.! ఈ మాటలు 'డీజే'ల్లో అదిరిపోయే మ్యూజిక్ తో ట్రెండ్ క్రియేట్ చేసింది.!



SUNDAY SPECIAL



**నేటి సాక్షి, కరీంనగర్ (రాధారపు నర్సయ్య)**

'నమస్తే శీనన్నా'! 'హలో.. శ్రీనివాస్ గారూ..' 'ఏంరా.. శీను'.. 'అరేయ్ శీనిగా'.. అంటూ ప్రతీరోజూ ఎక్కడో చోట వింటూనే ఉంటాం.. పిలుస్తూనే ఉంటాం.! ఆ పేరుగల వ్యక్తితో ఏర్పడ్డ బంధాన్ని బట్టి.. వరసను బట్టి.. చనువును బట్టి.. వయసును బట్టి పిలుచుకుంటూ ఉంటాం.! ఇలా ప్రతీ పదిమందిలో ఒకరు కచ్చితంగా శ్రీనివాస్ అనే వ్యక్తి కలిగిఉంటారు. హోటళ్లోనో.. ఫంక్షన్లలోనో.. 'రేయ్ శీనూ' అని పిలిస్తే ఓ ఇద్దరు.. ముగ్గురైనా 'తలతిప్పి' చూస్తుండడం గమనిస్తాం.! లేదా ఓ కొత్త చోటుకి వెళితే.. 'గీ-శ్రీనివాస్' అడ్రస్ చెబుతారాంటే 'ఏ-శ్రీనివాస్' అని ఎదురు ప్రశ్నిస్తుంటారు.! ఎందుకంటే ఆ వాడకట్టులో ఓ నలుగురైదుగురు 'శ్రీనివాసు'లుంటరాయె.! దానికి వారు ఇంటిపేరు.. ఒంటి కలరు.. పేరు చివర సామాజిక వర్గమో.. కులవృత్తో.. పనిచేసే ఉద్యోగమో.. వ్యాపారమో.. ఏదోకటి కచ్చితంగా చెప్పాల్సి వస్తుంది.! ఇలాంటి పరిస్థితి ఎందుకొచ్చిందంటే.. ప్రతీ హిందూ కుటుంబీకులు జీవితంలో 'ఒక్కసారైనా-తిరుపతి' వెళ్లాలన్నది 'జీవిత కాలపు కోరిక'.! ఒక్కసారి ఆ దేవ దేవున్ని దర్శించుకుంటే.. ఆయన కరుణాకటాక్షాలతో తమ జీవితాలు బాగుపడతాయని భావిస్తారు. ఇదిగో ఇలాంటి వారికోసమే 'విష్ణుమూర్తి' కలియుగంలో ఏడుకొండలపై 'శ్రీనివాసుడి'గా అవతరించాడని పురాణాలు చెబుతున్నాయి.! ఆ 'శ్రీనివాసుడి' దర్శనం చేసుకున్నాక ఎవరికైనా మగ సంతానం కలిగినా.? లేక వారింటి దైవమైనా.? ఆ పుట్టిన పిల్లోడికి 'శ్రీనివాస్' అని నామకరణం చేసుకుంటారు.! ఇలా సమాజంలో 'శ్రీనివాస్' అనే పేరు పెట్టుకోబడిన వారందరూ కలిసి ఒక చోట సమావేశం అవుదామని నిర్ణయించుకున్నారు.! మొట్టమొదటిసారిగా 'జగిత్యాల' జిల్లా కేంద్రంలో 'మేమంతా శ్రీనివాస్ లమే' అంటూ గత సంవత్సరం 'శ్రీనివాస్ ల సేవా సంస్థ'ను ఏర్పాటు చేసుకుని 'ప్రథమ వార్షికోత్సవం' జరుపుకున్నారు.! ఆ తర్వాత ఒక 'వాట్సాప్ గ్రూప్' క్రియేట్ చేసుకుని యేడాది కాలంగా 'శ్రీనివాస్'ల పేరున్న వారంతా ఒకే చోట కలుసుకుని ఏకంగా 'ప్రపంచ రికార్డు'నే నెలకొల్పుకుందామని మహా సంకల్పానికి పూనుకున్నారు.ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో 'హలో.. శ్రీనివాస్ - ఛలో కరీంనగర్' పేరిట 'మహా కలయిక' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో 'తలసేమియా' అనే వ్యాధి బారిన పడ్డ పిల్లలకు అవసరమైన రక్తనిధి కోసం 'మెగా రక్తదాన శిబిరాన్ని' కూడా ఏర్పాటుకు సంకల్పించారు.! అసలు ఈ 'శ్రీనివాస్' పేరు పవిత్రతపై..ఆ పేరు కలిగిన మహోన్నత వ్యక్తులు.. చరిత్రకారులు..అన్ని రంగాల్లో పేరు గడించిన ప్రముఖులు..ఆ పేరిట వచ్చిన సినిమాలు.. ఇతరత్రా అంశాలపై 'నేటి సాక్షి' అందిస్తోన్న 'ఆదివారం- ప్రత్యేక కథనం'.!

## ఎందరో శ్రీనివాస్ అనే మహానుభావులు

ఆ దేవదేవుడు 'శ్రీనివాసుడి' తర్వాత.. భూప్రపంచంలో చాలా మంది 'శ్రీనివాస్' పేరిట గొప్పగా కీర్తిగడించినవారున్నారు.! ఇందులో తొలుత సినిమా రంగంలో ప్రసిద్ధి గాంచిన వారిని గుర్తుచేసుకోవచ్చు. పీబీ శ్రీనివాస్ (నాటి తరం గాయకుడు), సింగీతం శ్రీనివాసరావు (ప్రముఖ దర్శకుడు), త్రివిక్రమ్ శ్రీనివాస్ (నేటి తరం దర్శకుడు), భీమినేని శ్రీనివాసరావు(దర్శకుడు), వీ శ్రీనివాస్ రెడ్డి(దర్శకుడు).. బెల్లంకొండ శ్రీనివాస్.. అవసరాల శ్రీనివాస్ (హీరో).. కోట శ్రీనివాసరావు(విలన్), ప్రభాస్ శీను.. చిత్రం శీను.. ఇలా ఎందరో నటులు.. నిర్మాతలు.. గాయకులు.. టెక్నీషియన్లు చిత్రసీమలో వెలుగొందుతున్నారు.

### రాజకీయాల్లో 'కీలకపాత్ర'

సినిమాల్లోనే గాక.. రాజకీయాల్లోను 'శ్రీనివాస్' నామధేయులు 'కీలకపాత్ర' పోషిస్తున్నారు.! మచ్చుకు 'పోచారం శ్రీనివాస్ రెడ్డి-స్పీకర్'గా పనిచేశారు. మంత్రులుగా తలసాని శ్రీనివాస్ యాదవ్.. శ్రీనివాస్ గౌడ్.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. కొండపల్లి శ్రీనివాస్.. కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మలు రాజ్యమేలితే.. ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్.. పీసీసీ అధ్యక్షులు డీ శ్రీనివాస్.. ఇక ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నవారున్నారు.!

### ఇక క్రీడారంగం.. ఇతరత్రా..

అలనాడు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ప్రపంచ ఖ్యాతినార్జిస్తే.. అదే తమిళనాడు నుంచి క్రికెట్ చరిత్రలో శ్రీనివాసన్ బీసీసీఐ అధ్యక్షుడుగా.. ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఫ్రాంఛైజీగా కీర్తి గడించారు. కొలచలం శ్రీనివాసరావు నాటకరంగ పితామహుడుగా ప్రసిద్ధిగాంచగా.. దేశపతి శ్రీనివాస్ కవి రచయితగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇదే క్రమంలో శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ అకాడమీ చైర్మన్ గా పదవినలంకరించారు.

### సినిమాల్లోనూ హవా'నే.!

'శ్రీనివాస కల్యాణం' అనే సినిమా పేరిట రెండు సినిమాలు వచ్చాయి. 'శీను' అని..'దుబాయ్ శీను'.. 'శీను-వాసంతి-లక్ష్మీ'.. 'అల్లుడు శీను'.. 'శీనుగాడు'.. ఇలా మరికొన్ని సినిమాలు వచ్చాయి.


**తెలుగు భాషలో 'శ్రీనివాస్' అనే పేరు ఒక విశ్వమంతటి అర్థాన్ని, ఒక సంస్కృతి అంతటి విలువను మోసుకుంటుంది. భక్తిలోనూ, శాస్త్రంలోనూ, కళలోనూ, నాయకత్వంలోనూ ఈ పేరు ప్రతిధ్వనిస్తుంది. 'హలో శ్రీనివాస్.. ఛలో కరీంనగర్' పేరుతో కరీంనగర్‌లో జరగబోయే ఈ మహాసభ, అదే మహిమను కొత్త రికార్డు రూపంలో ప్రపంచానికి పరిచయం చేయబోతోంది. గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో "ఒకే పేరున్న వారంతా ఒకేచోట చేరడం" అనే అరుదైన ఘనత సాధించాలనే ఉద్దేశంతో, వేలాది మంది శ్రీనివాసులు ఒకేచోట కూడబడి చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఇలా వీరంతా భక్తిలోనైనా, శాస్త్రంలోనైనా, కళలోనైనా, రాజకీయాల్లోనైనా 'శ్రీనివాస్' అనే పేరు తామాశించిన వేదికలో ఒక వెలుగుకిరణంలా మెరుస్తున్నారు.! ఒకే పేరు.. అనేక రంగులు.. అదే భారతదేశపు గర్వకారణం 'శ్రీనివాస' నామధేయంగా చెప్పుకోవచ్చు.! హలో.. నమస్తే శీనన్నా.! మళ్లీ కలుద్దాం.!!**






## గుప్త నిధుల కోసం తవ్వకాలు

**ఏడుగురు అరెస్ట్**



**నేటి సాక్షి, వరంగల్:** అధునాతన మెటల్ డిటెక్టర్‌తో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపడుతున్న ఏడుగురిని అరెస్ట్‌చేసినట్టు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఆయన వివరా ప్రకారం.. సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం మారపాక గ్రామానికి చెందిన నర్సింగోజు శంకర్, అగ్రహారం గ్రామానికి చెందిన ముద్దంగుల రవి, హనుమకొండ జిల్లా ముల్కనూర్‌కు చెందిన కంది శివాజీ, కరీంనగర్‌జిల్లా రేకుర్తికి చెందిన ఉట్ల అశోక్, మంకమ్మతోటకు చెందిన పడమటింటి రాజు, వేములవాడకు చెందిన ఎర్రం శరత్‌రెడ్డి, కరీంనగర్‌లోని రాంనగర్‌కు చెందిన మౌటం నాగరాజు కలిసి ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్నట్టు సమాచారం వచ్చింది. పోలీసులు వెంటనే అక్కడి వెళ్లి, వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.3 లక్షల విలువ గల అధునాతన మెటల్ డిటెక్టర్, క్రెటా కారు (టీఎస్15ఈఎల్4466), ఒక ట్యాబ్, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, తదుపరి చర్యల కోసం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్టు ఏసీపీ తెలిపారు. ఐతరబోయిన తిరుపతి అనే మరో నిందితుడు పరారీలో ఉన్నట్టు చెప్పారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌సార్ల రాజు, ఆర్ఎస్సై భాను ప్రకాష్, ఏఎస్సై ఉప్పలయ్య, డబ్ల్యూఏఎస్సై రాజేశ్వరి, కానిస్టేబుల్స్ సురేష్, సాంబరాజు, సురేందర్, శ్రీనివాస్‌ను ఏసీపీ మధుసూదన్ అభినందించారు.

## నాలుక కత్తిరించి.. రోకలిబండతో కొట్టి

**అనుమానంతో భార్యను కిరాతకంగా హత్య చేసిన భర్త**



**నేటి సాక్షి, కామారెడ్డి:** భార్యపై అనుమానంతో ఆమె నాలుక కత్తిరించి తలపై రోకలిబండతో కొట్టి దారుణంగా హతమార్చిన ఘటన కామారెడ్డి జిల్లా పెద్దకొడప్‌గల్ మండలం విఠల్‌వాడీతండాలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. తండాకు చెందిన పవార్ కిషన్, పవార్ సవిత(42)లు పదేళ్ల క్రితం తమ ఇద్దరు పిల్లలను తీసుకొని హైదరాబాద్ వెళ్లారు. ప్రస్తుతం లింగంపల్లి ప్రాంతంలో టీకొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. తండాలో గుడి పండగ ఉండటంతో 5 రోజుల క్రితం దంపతులు వచ్చారు. కొద్దిరోజులుగా భార్యపై అనుమానం పెంచుకున్న కిషన్ గురువారం రాత్రి ఆమెతో గొడవపడి కత్తెరతో నాలుక కత్తిరించాడు. అనంతరం రోకలిబండతో తలపై కొట్టాడు. బాధితురాలి కేకలు విని కాపాడేందుకు ఇంటి తలుపు పగులగొట్టి ఇరుగుపొరుగు లోనికి రాగా.. వారిపైనా కిషన్ దాడి చేసి గాయపరిచాడు. ఎట్టకేలకు అతడిని బంధించి సవితను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆమె మృతిచెందింది. సవిత అన్న జాదవ్ ఫూల్‌సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మామునూరు నాల్గో బెటాలియన్‌లో రక్తదాన శిబిరం

**నేటి సాక్షి, వరంగల్:** మామునూరు నాల్గో బెటాలియన్ ఆవరణలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కమాండెంట్ డీ శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంజీఎం బ్లడ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. విధినిర్వహణలో ఎంతో ఒత్తిడి ఉన్నప్పటికిని అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమయాల్లో ఉపయోగపడుతుందన్నారు. శిబిరంలో అధికారులు, సిబ్బంది మొత్తం 75 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ పీ శ్రీనివాసరావు, ఈ వీరన్న, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు విజయ్, కార్తీక్, రవి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, కృష్ణ, రిజర్వ్ ఎస్సైలు, బెటాలియన్ సిబ్బంది, ఎంజీఎం బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ రాంబాబు, బెటాలియన్ మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, శిరీష, హాస్పిటల్స్ స్టాఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు పాల్గొన్నారు.



## సదరం శిబిరాలు నిర్వహించాలి

- స్లాట్ బుక్ చేసుకున్న వారు వచ్చేలా సమాచారం చేరవేయాలి
- అర్హులకు సదరం సర్టిఫికెట్ అందించాలి
- సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్



**నేటి సాక్షి, సిరిసిల్ల:** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ కార్డుల జారీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు. సెర్ప్ సీఈవో మాట్లాడారు. సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. అర్హులైన వారికే సదరం సర్టిఫికెట్ అందించేలా చూడాలని ఆదేశించారు. అన్ని వైద్య కళాశాలలు, దవాఖానల్లో వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించుకోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటవెంటనే నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వైకల్య నిర్ధారణ పరీక్షలు, యూడీఐడీ కార్డుల జారీలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మొదటి స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా రెండో స్థానంలో ఉందని తెలిపారు.

**జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తాం..**

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వైకల్య నిర్ధారణ పరీక్షల కేంద్రాల్లో వసతులు కల్పిస్తామని ఇన్‌చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ తెలిపారు. శిబిరాల సమాచారం దరఖాస్తు చేరవేస్తామని వివరించారు. అప్లికేషన్లు పెండింగ్ లో లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డీపీఎం వంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

**అమృత్ 2.0 కు సిరిసిల్ల మున్సిపాలిటీ ఎంపిక**

**ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**




**నేటి సాక్షి, సిరిసిల్ల:** రాజన్న జిల్లాలో సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 పథకం కింద సిరిసిల్ల మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జీఐఎస్ సాంకేతికత ఆధారంగా బేస్ మ్యాప్స్, ల్యాండ్ యూజ్ మ్యాప్స్, మాస్టర్ ప్లాన్‌లు, అర్బన్ జియోపోర్టల్ సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తి చేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. వివిధ జిల్లా శాఖ అధికారులు సంబంధిత వివరాలు అందజేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. వారం రోజుల్లోగా వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత డేటా, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల వివరాలు అందజేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులం దరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జీఐఎస్ హబ్ డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డీటీసీపీఓ వరంగల్ ఏడీ జ్యోతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీటీసీపీఓ అన్సారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి కలెక్టర్‌కు రాజన్న ప్రసాదం

**నేటి సాక్షి, వేములవాడ:** జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్ ను వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి శనివారం మర్యాదపూర్వంగా కలిసి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ ఇన్‌చార్జి కలెక్టర్ కు వివరించారు.




## నిబంధనల ప్రకారం ధాన్యం కొనాలి



- ఏఈవోలు కేంద్రాలను సందర్శించాలి
- కొనుగోళ్లపై అవగాహన కల్పించాలి
- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

**నేటి సాక్షి, సిరిసిల్ల:** కొనుగోలు కేంద్రాలను రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఆధారంగా, నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూర్ లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె క్షేత్ర స్థాయిలో సందర్శించి, కేంద్రంలో రైతుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. 17 శాతం తేమ రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోళ్ళు ప్రారంభించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తప్పకుండా సందర్శించి, రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేస్తూ, అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్రంలోని రిజిస్టర్ లను పరిశీలించి, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని పేర్కొన్నారు. సందర్శనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాలశాఖ అధికారి చంద్రప్రకాష్, తహశీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏఓ మీర్జా ఫసాహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెట్రోల్ బంక్ భేష్

**ఉపాధి కల్పించడం అభినందనీయం**

**ఇన్‌చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇన్‌చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ కొనియాడారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇన్చార్జి కలెక్టర్ ను పలువురు దివ్యాంగులు శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తమకు జిల్లా అధికార యంత్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులో ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పెట్రోల్ బంక్ ఎక్కడ ఉందని? ఎంత మందికి ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు.



# ఆఖరి వన్డేలో భారత్ ఘన విజయం

**టీమ్ఇండియా ఆల్‌రౌండ్ ప్రదర్శన**

**38.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన భారత్**

**హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ బ్యాట్‌తో విధ్వంసం**

**కోహ్లి అద్భుతమైన హాఫ్ సెంచరీ నమోదు**

ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌ను భారత్ విజయంతో ముగించింది. సిడ్నీ వేదికగా శనివారం జరిగిన మూడో వన్డేలో టీమ్ఇండియా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఘన విజయం సాధించింది. స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ (121), విరాట్ కోహ్లి (74) చెలరేగడంతో 237 పరుగుల లక్ష్యాన్ని భారత్ 38.3 ఓవర్లలోనే ఛేదించింది. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్?వుడ్ 1 వికెట్ దక్కించుకున్నాడు. సెంచరీతో కదం తొక్కిన రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. 237 లక్ష్య ఛేదనను రోహిత్- గిల్ ధాటిగానే ఆరంభించారు. కెప్టెన్ శుభ్?మన్ గిల్ (24), రోహిత్ బౌండరీలు బాదడంతో జట్టు స్కోర్ 10 ఓవర్లకు 60 దాటింది. ఈ దశలో గిల్‌ను హేజిల్‌వుడ్ ఔట్ చేశారు. ఆ తర్వాత ఆసీస్‌కు మరో వికెట్ దక్కలేదు. విరాట్ కోహ్లితో రోహిత్ చాలా రోజుల తర్వాత భారీ పార్ట్?నర్షిప్ నిర్మించాడు. ఈ ఇద్దరూ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలోనే రోహిత్ సెంచరీ, విరాట్ హాఫ్ సెంచరీ పూర్తి చేశారు.వన్డేల్లో హిట్?మ్యాన్?కు ఇది 33వ శతకం కావడం విశేషం. అటు విరాట్?కు ఇది 75వ వన్డే హాఫ్ సెంచరీ. సెంచరీ తర్వాత రోహిత్ స్పీడ్ పెంచాడు. మ్యాథ్యూ షార్ట్ వేసిన 38వ ఓవర్లో రోహిత్ సిక్స్, ఫోర్ బాదగా, ఆ తర్వాతి ఓవర్లో విరాట్ బౌండరీ కొట్టి మ్యాచ్?ను ముగించాడు. రో- కో జోడీ ఈ ఇన్నింగ్స్?తో అభిమానులకు ట్రీట్ ఇచ్చింది. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 169 బంతుల్లో 168 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.




ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. మ్యాట్ రేన్‌షా(58 బంతుల్లో 2 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిచెల్ మార్ష్(41), మాథ్యూ షార్ట్(30) విలువైన ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా(4/39) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసారు. వాషింగ్టన్ సుందర్(2/44) రెండు వికెట్లు పడగొట్టాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు ఆసీస్‌కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్(29), మిచెల్ మార్ష్(41) శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించిన అనంతరం సిరాజ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి పవర్ ప్లేలో ఆసీస్ వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. అనంతరం మాథ్యూ షార్ట్‌తో కలిసి మిచెల్ మార్ష్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశాడు. కానీ హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేసి పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటికే మాథ్యూ షార్ట్(30)ను వాషింగ్టన్ సుందర్ ఔట్ చేయగా.. అలెక్స్ క్యారీ(24)ని శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ క్యాచ్‌తో హర్షిత్ రాణా ఔట్ చేశాడు. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో అయ్యర్ పక్కటెముకలకు తీవ్ర గాయమైంది. ఓవైపు వికెట్లు పడినా మరోవైపు మ్యాచ్ రేన్‌షా 48 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని వాషింగ్టన్ సుందర్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. ఆ వెంటనే మిచెల్ ఓవెన్‌ను హర్షిత్ రాణా ఔట్ చేయగా.. మిచెల్ స్టార్క్‌ను కుల్దీప్ యాదవ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. నాథన్ ఎల్లిస్(16)ను ప్రసిధ్ కృష్ణ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆడమ్ జంపాతో కలిసి కూపర్ కాన్లీ కాసేపు పోరాడాడు. ప్రసిధ్ కృష్ణ బౌలింగ్‌లో బౌండరీలు రాబట్టాడు. అతనితో పాటు జోష్ హాజెల్ వుడ్(0)ను ఔట్ చేసిన హర్షిత్ రాణా ఆసీస్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. అనంతరం భారత్ 38.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 232 పరుగులు 69 బంతులు మిగిలి ఉండగానే సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(24) మరోసారి విఫలమవ్వగా.. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్ ఒక వికెట్ పడగొట్టాడు. సెంచరీతో చెలరేగిన రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది. బుధవారం నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. 237 పరుగుల స్వల్ప లక్ష్యఛేధనలో టీమిండియాకు శుభారంభం దక్కింది. శుభ్‌మన్ గిల్(24) త్వరగానే ఔటైనా... తొలి వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం లభించింది. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లితో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. 63 బంతుల్లో రోహిత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. విరాట్ కోహ్లి తనదైన శైలిలో చెలరేగాడు. 56 బంతుల్లో కోహ్లి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. రోహిత్ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 168 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు.

## మేం మళ్లీ ఆడుతామో లేదో తెలియదు

**రోహిత్ శర్మ సంచలన వ్యాఖ్యలు**

తాను, విరాట్ కోహ్లి మళ్లీ ఆస్ట్రేలియా పర్యటనలో ఆడుతామో లేదో తెలియదని టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. కానీ ఆస్ట్రేలియా గడ్డపై ఆడిన ప్రతీ క్షణాన్ని ఆస్వాదించామని హిట్ మ్యాన్ చెప్పుకొచ్చాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో రోహిత్ శర్మ(125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 121 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. విరాట్ కోహ్లి(81 బంతుల్లో 7 ఫోర్లతో 74 నాటౌట్) అజేయ అర్ధశతకంతో రాణించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా 9 వికెట్ల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయానంతరం దిగ్గజ క్రికెటర్లు రవి శాస్త్రి, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లతో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాకు హిట్ మ్యాన్ ధన్యవాదాలు తెలిపాడు.'నాకు ఆస్ట్రేలియా పర్యటనకు రావడం ఎప్పుడూ ఇష్టమే. సిడ్నీ వేదికగా ఆడటం సంతోషంగా ఉంటుంది. నా తొలి ఆసీస్ పర్యటన 2008 నుంచి మధుర జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ పర్యటన కూడా చాలా సరదాగా గడిచింది. మేం మళ్లీ క్రికెటర్లుగా ఆసీస్‌కు వస్తామో లేదో తెలియదు. కానీ నేను ఈ గడ్డపై ప్రతీ క్షణాన్ని ఆస్వాదించాను. గత 15 ఏళ్లలో మేం సాధించిన ఘనతల కంటే క్రికెట్ ఆడటాన్ని ఎక్కువగా ఆస్వాదించాం. ఆసీస్ గడ్డపై ఆడటం నాకు ఎప్పుడూ ఇష్టమే. విరాట్ కోహ్లికి కూడా ఇలానే ఉంటుందని అనుకుంటున్నాను. ఆస్ట్రేలియాకు ధన్యవాదాలు'అని రోహిత్ తెలిపాడు.ఈ మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. ఈ సందర్భంగా తన ప్రదర్శన గురించి మాట్లాడిన రోహిత్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఆస్ట్రేలియా కండిషన్స్ ఎప్పుడూ ఇలానే ఉంటాయి. ఇక్కడ రాణించడం అంత సులువు కాదు. నేను సుదీర్ఘ కాలం క్రికెట్ ఆడలేదు. కానీ ఈ పర్యటన కోసం బాగా సిద్దమయ్యాను. మేం ఈ సిరీస్ గెలవలేకపోయాం. కానీ మాకు చాలా సానుకూల అంశాలు ఉన్నాయి. యువ ఆటగాళ్లు చాలా విషయాలు నేర్చుకున్నారు.'అని రోహిత్ శర్మ తెలిపాడు.




## పెద్ద గండం నుంచి గట్టెక్కా..

**ఆట ఎప్పటికప్పుడూ కొత్త పరీక్ష పెడుతుంది**

**టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి**

పెద్ద గండం నుంచి గట్టెక్కానని టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి తెలిపాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్నా ఆట ఎప్పటికప్పుడూ కొత్త పరీక్ష పెడుతుందన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన తర్వాత అజేయ హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడం సంతోషంగా ఉందని కోహ్లి చెప్పాడు.మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో రోహిత్ శర్మ(125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 121 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. విరాట్ కోహ్లి(81 బంతుల్లో 7 ఫోర్లతో 74 నాటౌట్) అజేయ అర్ధశతకంతో రాణించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా 9 వికెట్ల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయానంతరం దిగ్గజ క్రికెటర్లు రవి శాస్త్రి, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లతో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాతో పాటు ప్రేక్షకులకు విరాట్ కోహ్లి ధన్యవాదాలు తెలిపాడు.'అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్నా ఆట కొత్త దారులను చూపిస్తోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన తర్వాత ఈ మ్యాచ్‌లో రాణించడం సంతోషంగా ఉంది. పెద్ద గండం నుంచి గట్టెక్కిన ఫీలింగ్ కలుగుతోంది. పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు రాణించడం సవాల్‌గా ఉంటుంది. ఈ కఠిన పరిస్థితులే నా అత్యుత్తమ ఆటను బయటకు తీస్తాయి. ఇంకొన్ని రోజుల్లో నాకు 37 ఏళ్లు నిండనున్నాయి. కానీ ఛేజింగ్ ఎప్పుడూ నాలో ఉత్తమమైన ఆటను బయటకు తెస్తుంది. రోహిత్ శర్మతో కలిసి భారీ భాగస్వామ్యం నెలకొల్పడం, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడం సంతోషంగా ఉంది.రోహిత్‌తో బ్యాటింగ్ చేయడం చాలా ఈజీ. ఈ మ్యాచ్‌లో మేం కండిషన్స్‌ను బాగా అర్థం చేసుకున్నాం. జోడీగా మేం ఆటను ఆస్వాదిస్తాం. బహుషా మేం ఇప్పుడు అత్యంత అనుభవమైన జోడీ కావచ్చు. కానీ మేం కుర్రాళ్లుగా ఉన్నప్పుడే మంచి భాగస్వామ్యంతో జట్టును గెలిపించగలమని గ్రహించాం. మా జోడీ ప్రయాణం 2013లో స్వదేశంలో ఆసీస్‌తో జరిగిన సిరీస్‌లో మొదలైంది. 20 ఓవర్లు మేం ఇద్దరం కలిసి ఆడితే మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగుస్తాయని ప్రత్యర్థులకు కూడా తెలుసు. ఆస్ట్రేలియాకు రావడం మాకు చాలా ఇష్టం. ఇక్కడ మేం అత్యుత్తమ క్రికెట్ ఆడాం. ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరై మాకు మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు'అని కోహ్లి తెలిపాడు.




## బీసీసీఐ ఆదేశాన్ని ధిక్కరించిన సర్ఫరాజ్ ఖాన్

ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ విషయంలో భారత క్రికెట్ వర్గాల్లో గందరగోళం నెలకొంది. సౌతాఫ్రికా 'ఏ' జట్టుతో జరగనున్న అనధికార టెస్ట్ సిరీస్‌కు సర్ఫరాజ్ ఖాన్‌ను సెలెక్టర్లు ఆశ్చర్యకరంగా పక్కన పెట్టారు. అంతేకాకుండా జాతీయ జట్టులో స్థానం దక్కాలంటే ముంబై జట్టులో అతను తన కామన్ ప్లేస్ (నం. 5) కంటే పై స్థానంలో బ్యాటింగ్ చేయాలని బీసీసీఐ సూచించినట్లు సమాచారం. అయితే, ముంబై కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ ఈ సూచనను దాదాపుగా తోసిపుచ్చారు. తమ బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉందని, మార్పు అవసరం లేదని స్పష్టం చేశారు. దీంతో సర్ఫరాజ్ ఖాన్ భవిష్యత్ సెలక్షన్ల కోసం ముంబై జట్టులో ఏ స్థానంలో బ్యాటింగ్ చేయాలనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. వెస్టిండీస్ సిరీస్‌కు సెలక్ట్ కాకపోవడంపై నిరాశ చెందిన సర్ఫరాజ్ ఖాన్, సౌతాఫ్రికా 'ఏ'తో జరగనున్న రెండు మ్యాచ్‌ల అనధికార టెస్ట్ సిరీస్‌లో కచ్చితంగా ఆశించాడని సమాచారం. అయితే, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతన్ని ఈ సిరీస్‌కు కూడా విస్మరించింది. దీంతో సర్ఫరాజ్ రంజీ ట్రోఫీలో ముంబై తరపున ఆడాల్సి వచ్చింది. సర్ఫరాజ్ చివరిసారిగా 2024లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ తరఫున ఆడాడు. జాతీయ జట్టులోకి తిరిగి రావాలంటే, సర్ఫరాజ్ ఖాన్ తన నం.5 ప్లేస్ నుండి పై స్థానంలో బ్యాటింగ్ చేయాలని బీసీసీఐ సూచించినట్లు వార్తలు వచ్చాయి. దీనివల్ల అతను తన సామర్థ్యాన్ని మరింత ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందని సెలెక్టర్లు భావించారు. అయితే, ముంబై జట్టు కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ ఈ అంశంపై భిన్నంగా స్పందించారు. జమ్మూ కాశ్మీర్‌తో జరిగిన సీజన్ తొలి మ్యాచ్‌లో సర్ఫరాజ్, సీనియర్ ఆటగాళ్లు అజింక్యా రహానే, సిద్దేష్ లాడ్ తర్వాత బ్యాటింగ్ చేశాడు. శార్దూల్ ఠాకూర్ స్పష్టం చేస్తూ.. "మా బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉంది, మేము ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదు" అని అన్నారు. సర్ఫరాజ్ ఖాన్ తిరిగి భారత జట్టులోకి రావడానికి ఇండియా 'ఏ' మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదని శార్దూల్ ఠాకూర్ పేర్కొన్నారు. గాయం నుంచి కోలుకొని తిరిగి ఆడుతున్న సర్ఫరాజ్, స్థిరంగా పరుగులు సాధిస్తే, అతను నేరుగా జాతీయ టెస్ట్ జట్టులోకి తిరిగి రాగలడు అని ఠాకూర్ బలంగా చెప్పారు. "ఇండియా 'ఏ' జట్టు అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధం చేయాలనుకునే ఆటగాళ్లను చూస్తుంది. అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు సర్ఫరాజ్‌కు ఇండియా 'ఏ' మ్యాచ్‌లు అవసరం లేదని నేను భావిస్తున్నాను. అతను పరుగులు చేస్తే నేరుగా టెస్ట్ సిరీస్‌లో కూడా ఆడగలడు" అని ముంబై కెప్టెన్ తెలిపారు. సర్ఫరాజ్ ఖాన్ ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా రాణించగల కెపాసిటీ ఉన్న సీనియర్ ఆటగాడని శార్దూల్ ఠాకూర్ కొనియాడారు. "అతను ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో ఎప్పుడూ మంచి ప్రదర్శన ఇచ్చే సీనియర్ ప్రొఫెషనల్. అతను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా, స్థిరంగా భారీ స్కోర్లు చేస్తూనే ఉంటాడు. అతను నిరాశపరచని స్పెషల్ టాలెంటెడ్ పర్సన్" అని ఠాకూర్ అన్నారు. ప్రస్తుతానికి భారత జట్టు యాజమాన్యం, సెలెక్టర్లు సర్ఫరాజ్ భవిష్యత్తుపై ఇంకా స్పష్టమైన నిర్ణయానికి రాలేదు. దీంతో ముంబై సెలెక్టర్లు, జాతీయ సెలెక్టర్ల మధ్య సమన్వయం లోపించినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో సర్ఫరాజ్ దృష్టి కేవలం భారీ స్కోర్లు చేయడంపైనే ఉంది.




## ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లతో అసభ్య ప్రవర్తన

ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ టీం ప్లేయర్లతో భారత్‌లో అసభ్యంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపుతోంది. ఆస్ట్రేలియా జట్టు వన్డే వరల్డ్ కప్ ఆడేందుకు ప్రస్తుతం భారత్‌లో ఉంది. అయితే ఇండోర్ లో ఓ బైకర్ ఇద్దరు ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లను అభ్యకరంగా తాకుతూ వారితో అనుచితంగా ప్రవర్తించాడు. ఇండోర్ అడిషనల్ డిసిపి రాజేష్ దండోటియా ప్రకారం.. గురువారం (అక్టోబర్ 23న) ఉదయం 11 గంటలకు ఈ ఘటన జరిగింది. ఆస్ట్రేలియా జట్టుకు చెందిన ఇద్దరు మహిళా క్రీడాకారిణులు హెూటల్ రాడిసన్ బ్లూ నుంచి సమీపంలోని కేఫ్‌కు నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో బైక్ మీద వెళ్తున్న ఒక వ్యక్తి వారిని అనుసరించి తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆ వెంటనే బైక్‌తో నిందితుడు పరారయ్యాడు. ఆస్ట్రేలియా మహిళల జట్టు భారతదేశంలో వన్డే ప్రపంచ కప్ ఆడటానికి వచ్చిందని తెలిసిందే. ఆస్ట్రేలియా ప్లేయర్లు వెంటనే జట్టు భద్రతా అధికారి డెన్నీ సిమన్స్ కు ఎస్ఓఎస్ నోటిఫికేషన్ పంపారు. ఆ తర్వాత సెక్యూరిటీ టీమ్, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎంఐజి పోలీస్ స్టేషన్ పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. సిసిటివి ఫుటేజ్ ద్వారా నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడ్ని ఆజాద్ నగర్‌కు చెందిన అఖిల్ ఖాన్ అని గుర్తించారు. ఈ ఘటనతో అంతర్జాతీయ క్రీడాకారులు సిటీలో ఉన్నప్పుడు ఇండోర్ పోలీసుల భద్రతా ఏర్పాట్లపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసుపై ఇండోర్ అడిషనల్ డిసిపి రాజేష్ దండోటియా స్పందించారు. ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లను తాకుతూ, అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడు అఖీల్ ఖాన్‌ను అరెస్టు చేశామన్నారు. హెూటల్‌లో పోలీసులు ఉన్నారని, అయితే సెక్యూరిటీ విషయంలో ఎక్కడ లోపం జరిగిందో పరిశీలిస్తున్నామని తెలిపారు. హెూల్కర్ స్టేడియంలో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన మరుసటి రోజు ఆస్ట్రేలియా మహిళా జట్టులోని ఇద్దరు క్రికెటర్లు ఇండోర్‌లోని ఒక కేఫ్‌కు నడుచుకుంటూ వెళుతున్నారు. ఆ సమయంలో ఒక బైకర్ వారిని ఫాలో అయి అనుచితంగా తాకినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ధృవీకరించింది. ఈ విషయాన్ని జట్టు భద్రతా సిబ్బంది పోలీసులకు రిపోర్ట్ చేశారని తెలిపింది. మహిళల ప్రపంచ కప్ 2025 చివరి దశకు చేరుకుంటోంది. నాలుగు జట్లు సెమీఫైనల్స్ కు చేరగా జాబితాలో తొలి జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, భారతదేశం కూడా సెమీ-ఫైనల్ చేరాయి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





## ది గర్ల్ ఫ్రెండ్..అందరికీ కనెక్ట్ అయ్యే కథ


రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. ఇందులో రష్మికకు జోడీగా దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. నవంబర్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారని.. విడుదలయ్యాక రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రష్మిక విచారం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి అని అందరూ చెబుతారని.. కానీ, అలాంటి పరిస్థితుల్లో మన చేతిలో ఏమీ ఉండదన్నారు. ఇక సినిమా గురించి మాట్లాడుతూ ఇది ప్రేమకథే కానీ.. ఇప్పటివరకూ ఇలాంటి కథను ఎవరూ తెరకెక్కించలేదన్నారు. చాలా సున్నితమైన కథతో దీన్ని రూపొందించారు. ఈ సినిమా కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది. నాకు బాక్సాఫీసు నంబర్లు, సక్సెస్ తెలియవు.. ఆడియన్స్‌కు మంచి కథ చెప్పాలని మాత్రమే ఆలోచిస్తాను అని చెప్పారు. రిలేషన్‌లో ఉన్నవారు ఎవరైనా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుందీ చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే ఈ సినిమాను రూపొందించ గలిగాను. ట్రెండ్‌లో ఉన్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కనపెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. ఈ ఇద్దరూ ఇరగదీశారు. 13 ఏళ్ల నుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్‌లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది. 5 ఏళ్ల క్రితం దాన్ని స్క్రీన్‌ప్లేగా రాసుకున్నాను. అది ఇన్ని రోజులకు మీ ముందుకు వచ్చిందని రాహుల్ రవీంద్రన్ అన్నారు. దీక్షిత్‌శెట్టి, రష్మిక అద్భుతంగా నటించారు. కచ్చితంగా ఈ చిత్రానికి అవార్డు వస్తుంది. రష్మిక అనడం కంటే ఇండియన్ క్రష్మిక అనాలేమో. ఈ సినిమాకు ప్రేయసితో వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండాలి. ÷-లకైమాక్స్ అయ్యాక ఆ అమ్మాయి మిమ్మల్ని హగ్ చేసుకుంటే మీరు మంచి బాయ్‌ఫ్రెండ్.. సైలెంట్‌గా వెళ్లిపోతే మాత్రం కొట్టడం ఖాయం అని బన్నీ వాసు సరదాగా చెప్పారు.

# ఆకట్టుకుంటోన్న బాహుబలి ట్రైలర్

పాన్ ఇండియాను ఊపేసిన బాహుబలి రెండు చిత్రాలు ఒక్కటిగా రాబోతున్నాయి. పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'బాహుబలి' చిత్రాన్ని మ-రోసారి విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబర్ 31న మూవీని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయగా విపీరీతంగా వైరల్ అవుతోంది. ఇద్దరు మిత్రులు.. ఒక సింహాసనం, ఇద్దరు మహిళలు.. ఒక యుద్ధం, రెండు వాగ్దానాలు.. ఒక ఉల్లంఘన, రెండు చిత్రాలు.. ఒక అనుభవం పేరుతో చిత్రబృందం ఆకట్టుకునేలా ట్రైలర్‌ను తీర్చిదిద్దింది.







## రెండులారీల థాంక్స్..అల్లు అర్జున్‌కు శివ రిప్లై

నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం శివ నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. తెలుగు ఇండస్ట్రీ గురించి చెప్పాల్సి వస్తే.. 'శివ'కు ముందు.. తర్వాత అని చెబుతారని అన్నారు. ఈ రీరిలీజ్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి రెండు లారీల పేపర్స్ తీసుకెళ్లండి అని అభిమానులకు చెప్పారు. ఈ వీడియోను పోస్ట్ చేసిన నాగార్జున.. 'డియర్ అల్లు అర్జున్ .. రెండు లారీల థాంక్స్..' అని క్యాప్షన్ పెట్టారు.

## ఖైదీ-2 సీక్వెల్‌లో బిజీగా లోకేశ్ కనగరాజ్



దర్శకుడు లోకేష్ కనగరాజ్ చివరిగా రజనీకాంత్ హీరోగా కూలీ అనే సినిమా చేశాడు. అతని గత సినిమాలతో పోలిస్తే, ఆ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు. చెప్పుకోదగ్గ కలెక్షన్స్ వచ్చాయి, కానీ లోకేష్ కెరీర్‌లోనే అది వీకెస్ట్ వర్క్ అనే ముద్ర పడింది. ఈ సినిమా తర్వాత కమల్ హాసన్, రజనీకాంత్ కలిసి చేస్తున్న సినిమా కూడా లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తాడని అందరూ భావించారు. అయితే, అది నిజం కాదని తర్వాత తెలిసింది. అయితే, ఎట్టకేలకు మరోసారి రజనీకాంత్ అనే సినిమా చేసి హిట్ కొట్టాలని ఆయన ప్రయత్నం చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. అయితే, ఆ వార్తలన్నీ కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయి. తాజాగా అందుతున్న సమాచారం మేరకు, లోకేష్ తన తర్వాతి సినిమాగా కార్తి హీరోగా నటించిన ఖైదీ సినిమాకి సీక్వెల్‌గా ఖైదీ 2 చేయబోతున్నాడు. ఈ సినిమా లోకేష్ కనగరాజ్ సినిమాకి యూనివర్స్‌లో భాగంగా ఉండబోతోంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు మొదలైనట్లుగా అధికారిక సమాచారం. కార్తి హీరోగా వచ్చిన ఖైదీ సినిమా అప్పట్లో పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయింది. దానికి సీక్వెల్‌గా ప్లాన్ చేస్తున్నా, ఖైదీ 2 ఎలా ఉండబోతుందా అని ఆసక్తి రేగుతోంది.



## పురుషాధిక్యంలో మౌనమే సమాధానం

### కాజోల్ టాక్ షోలో జాన్వీ ఆసక్తికర విషయాలు

పురుషాధిక్య ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కొన్నిసార్లు మౌనంగా ఉండాల్సిందేనని నటి జాన్వీకపూర్ అభిప్రాయపడ్డారు. తాను ఎన్నోసార్లు అలా ఉన్నానని చెప్పారు. పరిశ్రమలో కొన్నిసార్లు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఆమె 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాత కరణ్‌జోహార్‌తో కలిసి జాన్వీ సందడి చేశారు. సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చాను. అయినప్పటికీ కొన్ని విషయాలు ఇక్కడికి వచ్చాకే నేర్చుకున్నాను. ఇక్కడ కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ఎదుర్కోవాలి. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను.. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. ఎంత గొప్పగా నటించే సామర్థ్యం ఉన్నప్పటికీ అవతలి వారి కోసం కొంచెం తగ్గి నటించాల్సి వస్తుంది. అలాగే మరికొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను 'ఇది నాకు నచ్చలేదు.. నేను చేయను' అని చెప్పే బదులు.. నాకు అర్థం కావడం లేదు అని చెప్పాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో రాజకీయాలను ఎదుర్కోవాలని జాన్వీకపూర్ చెప్పారు. ఈ విషయాలన్నీ ఆ షో వ్యాఖ్యాతల్లో ఒకరైన ట్వింకిల్ ఖన్నా అంగీకరించారు. తాను కూడా 1990ల్లో పరిశ్రమలో ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయం తనకు ఇప్పటికీ అర్థం కాదని పేర్కొన్నారు. ఇటీవల కూడా జాన్వీకపూర్ నెపోటిజం గురించి తన అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారు కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్-బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న 'పెద్ది'లో నటిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
26 అక్టోబర్ 2025


# మాధవరం గ్రామంలో వెదజల్లుతున్న దుర్గంధపు వాసన

- పట్టించుకోని అధికారులు.....
- వాసనకు తిండి తినలేక పోతున్నాం.....

**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 25 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధవరం గ్రామంలో పలు కాలనీలో దుర్గంధపు వాసన తో రెండు పూటల తిండి కూడా తినలేక పోతున్నామని మాధవరం గ్రామస్తులు మొగులన్న చంద్రమ్మ, రాజమ్మలు అన్నారు. శనివారం గ్రామంలో స్థానిక విలేకరులతో కాలనీవాసులు మాట్లాడుతూ దుర్గంధపు వాసన వెదజల్లుతున్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మురుగు నీటితో పాములు దోమలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుకున్న ఇండ్లలోకి మురుగునీరు చేరుతుందన్నారు. గ్రామంలో డ్రైనేజీలు కూడా సక్రమంగా లేవని వారు ఆరోపించారు. రెండు పూటలా తిండి కూడా తినలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. లో ఉన్న సర్పంచులు కూడా పట్టించుకోలేదు అన్నారు. ఇకనైనా



సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సిసి రోడ్లను వేయించాలని మాధవరం గ్రామస్తులు నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు లేనియెడల మాధవరం గ్రామస్తుల ఆధ్వర్యంలో మరికల్ మండల ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారి హెచ్చరించారు.

# ప్రపంచ భద్రతా సవాళ్లపై విద్యార్థుల చర్చ

- అపోలో యూనివర్శిటీలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 25:** యువతలో అంతర్జాతీయ దౌత్య దృక్పథం, చర్చా నైపుణ్యం, ప్రపంచ శాంతి పట్ల అవగాహన పెంచే ప్రయత్నంగా ది అపోలో యూనివర్సిటీ విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి దినోత్సవం సందర్భంగా మోడల్ యునైటెడ్ నేషన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "అంతర్జాతీయ భద్రతా మండలి సమావేశం" శైలిలో మాక్ సిమ్యులేషన్ నిర్వహించి, సైబర్ దాడులు, యుద్ధ ముప్పులు, మానవతా సవాళ్లు వంటి అంశాలపై విద్యార్థులు లోతైన చర్చలు జరిపారు. ఈ కార్యక్రమం శనివారం క్యాంపస్‌లోని డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి నాల్డెజ్ సెంటర్ ఆడిటోరియంలో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగింది. యునైటెడ్ నేషన్స్ సభ్య దేశాల ప్రతినిధులుగా విద్యార్థులు వ్యవహరిస్తూ, అంతర్జాతీయ భద్రత, సైబర్ యుద్ధం, దేశాల పరస్పర సహకారం వంటి అంశాలపై అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ప్రతి ప్రతినిధి తన దేశం తరపున వాదనలు, ప్రతివాదాలు చేస్తూ దౌత్య చాతుర్యాన్ని చాటారు. కార్యక్రమానికి ది అపోలో యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎ. సేతురామ సుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచ స్థాయి సమస్యలపై విద్యార్థులు లోతుగా ఆలోచించి, సమగ్ర పరిష్కారాలపై చర్చించడం భవిష్యత్తు నాయకత్వ లక్షణాలకు పునాది వేస్తుందని, ఇలాంటి



కార్యక్రమాలు విద్యార్థుల్లో విశ్లేషణా దృష్టిని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈ సంవత్సరానికి ఐక్యరాజ్యసమి ప్రధాన అజెండాగా ం "నాటో సభ్య దేశాలపై జరుగుతున్న సైబర్ దాడులు, మిశ్రమ యుద్ధ పద్ధతులు, సైనిక ముప్పుల నేపథ్యంలో వ్యూహాత్మక, మానవతా మరియు భద్రతా ప్రతిస్పందనలపై చర్చలు" అనే అంశాన్ని ఎంచుకుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు నేటి ప్రపంచానికి సంబంధించిన అత్యంత ప్రాధాన్యత గల అంశాలపై ఆలోచనాత్మక చర్చలు జరిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ దేశాల తరపున వాదనలు, ప్రతివాదనలు చేస్తూ సృజనాత్మక ఆలోచనలను వ్యక్తపరిచారు. చర్చల ముగింపులో ఉత్తమ ప్రతినిధులుగా ఎంపికైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె అగస్టిన్, అపోలో మోడల్ యునైటెడ్ నేషన్స్ క్లబ్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధా .పి, డాక్టర్ షాని ఎస్.ఎస్, క్లబ్ సభ్యులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. యు-ౖనైటెడ్ నేషన్స్ యొక్క శాంతి, మానవ హక్కులు, ప్రపంచ ఐక్యత వంటి విలువలను గుర్తు చేస్తూ కార్యక్రమం అర్థవంతంగా ముగిసింది.

# కల్తీ మద్యం అరికట్ట దిశగా ప్రభుత్వం: ఎమ్మెల్యే



- ఎక్సైజ్ సురక్ష యాప్ ఆవిష్కరణ,యాప్ వినియోగం పై అవగాహన

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా,(బాపట్ల రూరల్) :** కల్తీ మద్యం అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యం అని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు లోని మిత్ర వైన్స్ మద్యం దుకాణం వద్ద ఆకస్మిక తనికి నిర్వహించి, విక్రయిస్తున్న మద్యాన్ని స్వయంగా పరిశీలించి, కల్తీ మద్యాన్ని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఎక్సైజ్ సురక్ష యాప్ వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనకిలీ మద్యం కట్టడి కోసం టెక్నాలజీ బాటలో ఏపీ ప్రభుత్వం అని నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం "ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్" ను అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. బార్ కోడ్ స్కాన్ చేస్తే ఆ మద్యం బాటిల్‌కు సంబంధించిన అన్ని వివరాలు వెంటనే మీ మొబైల్‌లో కనిపిస్తాయని తెలియజేశారు. రిటైల్ షాపుల్లో కూడా స్కాన్ చేసిన తర్వాతే అమ్మకాలు జరగాలి అనే విధానం ప్రారంభమవుతోందని అన్నారు. వినియోగదారులు కూడా యాప్ ద్వారా తయారీ తేదీ, టైమ్, బ్యాచ్ నంబర్ వంటి వివరాలను చెక్ చేసుకోవచ్చు తెలిపారు. ప్రతి బాటిల్‌కి ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ సదు-పాయాలు ఉంటాయని తెలిపారు. ఒక షాపుకు సరఫరా చేసిన మద్యం ఇతర షాపుల్లో అమ్మడం అసాధ్యం అని అన్నారు. టెక్నాలజీతో మద్యం నియంత్రణలో కొత్త దశకు ఏపీ అడుగుపెడుతోంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, పార్టీ నేతలు తదితరులు ఉన్నారు.

# వర్షాలపై రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పంట పొలాలను పరిశీలన
- ప్రజలకు సురక్షితం ప్రాంతానికి తరలించేందుకు ఏర్పాటు
- బాపట్ల జిల్లా అధికారి ఆర్డిఓ గ్లోరియా

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** ఈనెల మూడు రోజులపాటు రానున్న వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు. కర్లపాలెం గ్రామం లోని పంట పొలాలను ఆర్డీవో గ్లోరియా పరిశీలించారు. మంతా తుఫాను కారణంగా రానున్న 4 రోజుల్లో అంటే 29 తారీఖు వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కావున రైతులు అప్రమత్తంగా ఉండి వారి పొలాలలో ఉండే నీళ్లను సాధ్యమైనంత వరకు త్వరగా తీసివేయాలని పంట డ్రైనేజ్ కు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే త్వరిత గతిన పరిష్కరిస్తామని రైతులను కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిని పంట నష్టం వివరాలను అడగగా వారు ప్రస్తుతానికి మండలంలో ఎటువంటి పంట నష్టం జరగలేదని తెలిపారు. ఆయన వెంట కర్లపాలెం మండల అధికారి అద్దూరి శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్ , సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.



# అంగన్వాడీ టీచర్ ఆత్మహత్య..

**ప్రెస్ నోట్ విడుదల చేసిన ఎస్ఐ జే.రమేష్..**



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** కడుపునొప్పి సమస్యతో గత కొంతకాలంగా బాధపడుతున్న అంగన్వాడీ టీచర్ మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాదకర ఘటన చందుర్తి మండలంలోని దేవుని తండా గ్రామంలో చోటు చేసుకుంది. సనుగుల గ్రామంకు చెందిన గొట్టే పరిమళ (36) దేవుని తండాలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఆమె భర్త ఆర్టీసీ హయర్ బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పరిమళ గత ఎనిమిది నెలలుగా గర్భసంచిలో గడ్డల సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యకు పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నా, ఎన్ని మందులు వాడినా కడుపునొప్పి తగ్గకపోవడంతో ఆమె తీవ్ర మనోవేదనకు లోనయ్యారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి, తన బెడ్ రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు చందుర్తి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనారోగ్యంతోనే పరిమళ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతురాలి ఆకస్మిక మరణంతో కుటుంబంలో తీరని దుఃఖం అలుముకుంది. అంగన్వాడీ టీచర్‌గా గ్రామ ప్రజలకు సుపరిచితురాలైన పరిమళ మృతి పట్ల స్థానికులు, సహచర ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# నేడు కొల్లంపల్లి కథలు ఉసేని గంధపు మహోత్సవాలు

**26న కొల్లంపల్లి కి పేట ఎమ్మెల్యే చిట్టెంపర్నికా రెడ్డి రాక....**



**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 25 :** నారాయణపేట జిల్లాలోని కొల్లంపల్లి గ్రామంలో వెలిసిన హజరత్ కతల్ హుస్సేనీ లు గంధపు మహోత్సవాల కార్యక్రమం ను ఆదివారం నాడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు హజరత్ కథలు హుసేని పీఠాధిపతులు సయ్యద్ ఆఫీస్ ఉల్లా ఉసేని తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొల్లంపల్లి గంధపు మహోత్సవ కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. గంధపు మహోత్సవాల కార్యక్రమానికి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి దర్శించుకుని ఆశీర్వాదం పొందాలని ఆయన కోరారు.

# మల్లారెడ్డి కి ఘన నివాళి



**నేటి సాక్షి( జిన్నారం) :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీ వ్యవస్థాపకులు, మాజీ వార్డు సభ్యులు స్వర్గీయ మల్లారెడ్డి గారి 23 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. మల్లారెడ్డి కుమారుడు మాజీ వార్డు సభ్యులు, సీనియర్ నేత బొల్లారం యాదిరెడ్డి , మల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి అభిమానులు, కార్యకర్తలు మాట్లాడుతూ బొల్లారం అభివృద్ధి లో ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. డిజైర్ సొసైటీ లో అనాథ పిల్లలు కు అన్నదానం కార్యక్రమం.

# డి ఐ జి శ్రీ ఎల్ ఎస్ చౌహాన్ ను కలిసిన పేట ఎస్పీ



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 25 :** ఇటీవల నారాయణపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారు ఈ రోజు జోగులాంబ గద్వాల జోన్ - 7 డీఐజీ శ్రీ ఎల్.ఎస్. చౌహాన్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా పూల బొకే అందించి కలిసారు. డి ఐ జి గారు ఎస్పీ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ వ్యవహారాలు, జిల్లాలో శాంతిభద్రత పరిస్థితులు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణపై వంటి విషయాల పై చర్చించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఆమినిగుంట బస్సు షెల్టర్ లో తమిళనాడు వాసి మృతి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :**మండలంలోని పంచాయతీ కేంద్రం ఆమెని గుంట బస్సు సెంటర్ నందు తమిళనాడు కు చెందిన వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది స్థానికుల కథల మేరకు తమిళనాడు రాష్ట్రం సైదాపేట చెన్నై కు చెందిన రామ లక్ష్మమ్మ 65 అనే వృద్ధురాలు నాలుగు రోజుల క్రితం ఆమెని గుంటకు వచ్చింది ఎవరో యాచకరాలు వచ్చిందని స్థానికులు వృద్ధురాలికి భోజన వసతులు కల్పిస్తూ వచ్చారు ఈ క్రమంలో ఆ వృద్ధురాలు బస్సు షెల్టర్ నందు మృతి చెందింది తొలుత అనాధ శవంగా భావించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు తరలివచ్చి వృద్ధురాలి తో తెచ్చుకున్న బ్యాగును తనిఖీ చేశారు ఆ బ్యాగులో వృద్ధురాలి ఆధార్ కార్డు ఉ ండడంతో వారు రామలక్ష్మమ్మగా గుర్తించి మరో పేపర్లో సెల్ ఫోన్ నెంబర్ ఉండగా వారు ఆ నెంబర్కు ఫోన్ చేయగా వృద్ధురాలు తన అమ్మ అని వస్తున్నామంటూ వారు తెలిపారు మరల సంచిలో వెతుకగా రూ 1.08 లక్షలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు అంతేకాకుండా మూడు బ్యాంకు పాస్ పుస్తకాలు ఉన్నట్లు వారు గుర్తించారు ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నారు

# తెలుగు అధ్యాపకుడి పోస్ట్ కోసం దరఖాస్తు ఆహ్వానం




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండల కేంద్రమైన చౌడేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడి పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ జయ ప్రకాష్ కోరారు ఆసక్తిగల అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలుతో ఈనెల 27న ప్రభుత్వ జూనియర్ కళాశాల చౌడేపల్లి నందు సంప్రదించాలని ఆయన కోరారు అభ్యర్థి ఎంఏ తెలుగులో 50% మార్కులు సాధించి ఉండాలన్నారు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు వాటి జిరాక్సును వారి వెంట తీసుకురావాలన్నారు

# ధన్వాడలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి....**



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 25 :**నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి మరియు సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే డా,, చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావాలి నరహరి, తన్వాడ సింగల్ విండో అధ్యక్షులు వెంకటరామరెడ్డి, మండల నాయకులు నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులు వంటా వార్పుతో నిరసన

**తమ ఇంటికి వెళ్లే రోడ్డు కొందరు కబ్జా చేశారని ఆరోపణ**



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు)జగిత్యాల :** జగిత్యాల జిల్లా వెల్కటూర్ మండలం జగదేవపేటకు చెందిన కొర్రి పోచయ్య, పెద్దలక్ష్మి వృద్ధ దంపతులు తమ ఇంటికి వెళ్లే రోడ్డును కొందరు కబ్జా చేశారని తమ బాధను విన్నవించారు.గత రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేసినట్లు వృద్ధ దంపతులు తెలిపారు.సీఎం ఫోన్ చేసి చెబితేనే సమస్య పరిష్కరిస్తామని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు న్యాయం చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద వంటా వార్పుతో వృద్ధ దంపతుల నిరసన తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలే స్ఫూర్తి

- పోలీస్ అమరవీరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజల సేవలో ప్రతి అడుగు అంకితం చెయ్యాలి
- అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బాపట్లలో 5 కిమీ మారథాన్ రన్ ప్రారంభం
- ప్రారంభించి, పోటీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** పోలీస్ అమరవీరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజల సేవలో ప్రతి అడుగు అంకితం చేయాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ జిల్లా పోలీసులకు, యువతకు పిలుపునిచ్చారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం 5 కిమీ మారథాన్ రన్ నిర్వహించడం జరిగింది. దీనిని జిల్లా ఎస్పీ గారు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా పాల్గొన్నారు. ఈ మారథాన్ రన్‌లో సుమారు 200 మంది విద్యార్థినులు, విద్యార్థులు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమైన మారథాన్ రన్ చీలిరోడ్డు, పాత బస్టాండ్ మీదుగా గడియార స్థంభం సెంటర్ వరకు వెళ్లి తిరిగి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకుంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీ-రుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం, వారి స్ఫూర్తిని యువతలో నింపడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కోసం అహర్నిశలు శ్రమించే పోలీస్ సిబ్బంది త్యాగాలు ఎప్పటికీ మరువరాని మహోన్నతమైనవని అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం ఐదు కిలోమీటర్ల మారథాన్ రన్ నిర్వహించామని, దీనిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పోలీసులతో పాటు విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. మొత్తం సుమారు 200 మందికి పైగా పాల్గొన్న ఈ మారథాన్‌లో విజేతలుగా నిలిచిన వారికి అక్టోబర్ 31వ తేదీన బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో వ్యాకృత, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నామని చెప్పారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ సేవా భావం, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు కిలోమీటర్ల మారథాన్ పరుగులో ఓవరాల్ విజేతలుగా బాపట్ల అగ్రికల్చర్ కళాశాలలో మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న డి. మనోహర్, పిజిఆర్ఎస్ సెల్‌లో విధులు నిర్వహించే సివిల్ కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మారెడ్డి, అగ్రికల్చర్ కళాశాలలో మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న బసల్ బోబాన్ లు వరుస మూడుస్థానాల్లో నిలిచారు. పోలీసుల కేటగిరీలో జి. పి. నాగ బ్రహ్మారెడ్డి, ఏఆర్ విభాగంలో విధులు నిర్వహించే జి. కృష్ణ, చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే సిహెచ్. దుర్గాప్రసాద్, విద్యార్థుల కేటగిరీలో అగ్రికల్చర్ కళాశాలకు చెందిన డి. మహేంద్ర, బసల్ బోబాన్, పి. వినయ్ కుమార్ లు, మహిళా విద్యార్థినులలో బాపట్ల అగ్రికల్చర్ కళాశాలకు చెందిన డి. దీపిక, జి. భార్గవి, షేక్. ఫిరోజా కౌశర్బీ లు వరుసగా మొదటి మూడు స్థానాలలో నిలిచారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయసారధి, బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, ఎస్బీ ఇన్స్పెక్టర్ జి. నారాయణ, బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్. రాంబాబు, ఆర్ఐలు షేక్. మౌలుద్దీన్, టి. శ్రీకాంత్ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలో ఘనత సాధించిన మానస



**నేటి సాక్షి, ప్రతినిధి అక్టోబర్ 25 :** రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు హైదరాబాద్ జియాగూడలో 21 అక్టోబర్2025 నుండి 23అక్టోబర్ 2025 తేదీలలో జరిగిన 5వ G.F.I అండర్-19 రాష్ట్రస్థాయి పోటీలలో, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, ఇంటర్ %జజుజ ×ర్% ఇయర్ చదువుతున్న అజ్మీరా మానస రెజ్లింగ్ 55 కిలోల విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది. ఈ విజయంతో ఆమె జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. అజ్మీరా మానస 1నవంబర్ 2025 నుండి 5నవంబర్ 2025 వరకు హర్యానా రాష్ట్రం, పానిపట్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననుంది అని పాఠశాల ప్రధానోఉపాధ్యాయురాలు తెలిపారు.మానస విజయాన్ని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, ఆవుల సునీత, పి ఈ టి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం రాయితీ పై విద్య అందిస్తాం

**శ్రీ భార్గవి విద్యా సంస్థ అధినేత పి వెంకట సురేష్**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం శ్రీ భార్గవి విద్యా సంస్థల యజమాని పీ.వెంకట సురేష్ జర్నలిస్టుల పిల్లలకు బాపట్ల నియోజక స్థాయిలో 50 శాతం రాయితీ పై విద్యను అందిస్తానని ప్రకటించారు.శనివారం ఆయన కర్లపాలెం లోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు గత 24 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో విద్య తో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన సేవా కార్యక్రమాలను గుర్తించి ఏ ఎస్ పి ఎల్ పి ఓ సంస్థ అబ్దుల్ కలాం జాతీయ అవార్డు ను తనకు ప్రకటించడం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేశారు. గత 18 సంవత్సరాలు వార్త దినపత్రికలో తాను పాత్రికేయుడుగా పనిచేసిన నేపథ్యం ఉ ందన్నారు. పాత్రికేయ మిత్రుల సాధక బాధకాలు తాను ప్రత్యక్షంగా అనుభవించినట్లు చెప్పారు. ఈ నేపద్యంలో తోటి జర్నలిస్టు మిత్రులకు తల వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.కావున బాపట్ల నియోజకవర్గ మీడియా మిత్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 25 :**పేట నియోజకవర్గం లోని ధన్వాడ,దామరగిద్ద మండల కేంద్రంలో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.. చిట్టెం పర్ణిక రెడ్డి, ధన్వాడ మండల సింగల్ విండో చైర్మన్ వెంకటరామరెడ్డి, చిట్టెం మాధవరెడ్డి, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి, సంబంధిత శాఖ అధికారులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పోరాటానికి సహకరించిన మూడు మండలాల ప్రజలకు కృతజ్ఞతలు

- కేంద్రం హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు
- బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలం లోని మాదాపూర్ గ్రామానికి చెందిన బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా చేస్తున్న బ్రిడ్జి పోరాటానికి సహకరించిన మూడు మండలాల ప్రజలకు పాత్రికేయులకు అలాగే సి ఆర్ ఐ ఎఫ్ నిధుల నుండి మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణానికి 77 కోట్ల రూపాయలు మంజురు చేయించినందుకు కేంద్రం హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు . అనంతరం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ బ్రిడ్జి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని అయన కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
26 అక్టోబర్ 2025


# జనంబాటలో జాగృతి జిల్లా నేతలు



- నిజామాబాదు జిల్లాలో జాగృతి కార్యక్రమం ప్రారంభం

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 25:** జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ...సామాజిక తెలంగాణ,సమాన న్యాయం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రారంభించిన జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నిజామాబాదు జిల్లాలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీనివాస్,కార్యదర్శి అర్చన సేనపతి,రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తఫా,రామ్ కోటి,సోషల్ మీడియా కన్వీనర్ వర్ష,జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య,విద్యార్థి విభాగం రాము యాదవ్,నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ:- ఉద్యమకారులకు ఊపిరిగా,బడుగులకు బాసటగా, ఆదివాసులకు అండగా,నిరుద్యోగులకు మద్దతుగా, సామాజిక న్యాయం లక్ష్యంగా జాగృతి జనం బాట కార్యక్రమం కొనసాగుతోంది.ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపి ప్రజల్లో అవగాహన కలిగించడం ప్రధాన ఉద్దేశ్యం.మేధావులతో చర్చలు జరిపి ప్రజలతో మమేకమయ్యే ఈ కార్యక్రమం తెలంగాణలో నూతన దిశను చూపుతుంది అని పేర్కొన్నారు.కప్పాటి పాండు రంగా రెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# అక్టోబర్ 30లోగా వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు



**నేటి సాక్షి, ప్రతినిధి అక్టోబర్ 25:** వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం ఈనెల 30అక్టోబర్ లోగ దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోగలరని నల్లబెల్లి మండల వ్యవసాయ అధికారి బన్ను రజిత అన్నారు. వాటి వివరాలు:బ్యాటిరి స్పియర్స్-147, పవర్ స్ప్రేయర్-31,ట్రాక్టర్ పని ముట్లు, బ్రష్ కటర్స్-02 పవర్ వీడర్లు -01 మరియు స్ట్రా బేలర్ -02,పవర్ టిల్లర్- 01 కావలిసిన రైతులు రైతు వేదిక, నల్లబెల్లి లో దరఖాస్తుకు సంప్రదించగలరనీ మనవి లేదా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించగలరు. SC ST రైతులకు జనరల్ మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ,ఇతరులకు 40శాతం సబ్సిడీ ఉందంటూ తెలిపారు. పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరని. ఆసక్తి వున్నా రైతులు దరఖాస్తు ఫారం నింపి దానితోపాటు పట్టాదారు పాస్బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ను జత చేసి సమర్పించలి అని ఏవో రజిత తెలిపారు.

# కబ్జాకు గురైన నక్షబాటను ఇప్పించండి

## కందుకూరు ఎమ్మార్వో, ఆర్డీవోలకు వినతి పత్రం

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 25:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రానికి చెందిన బాచుపల్లి గ్రామం మీదగా వయా పెరుగూడ మొదలుకొని కొత్తగూడా వరకి ఉన్న రోడ్డు సమస్య గురించి .మద్దుల లక్ష్మారెడ్డి కోల్టిఫారం కబ్జా చేసినటువంటి నక్ష బాటను ఇప్పించాలి అని ఎమ్మార్వో మరియు ఆర్డీవో ను కోరడం జరిగింది. ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నక్ష బాట ఏఏ సై నో ఉన్నదో. ఏడి సర్వేకు పెట్టించి నక్షబాట ఉంటే తప్పనిసరిగా నక్ష బాటను తీపిస్తానని సారు మాట ఇవ్వడం జరిగింది.అలాగే ఎమ్మార్వో కి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎమ్మార్వో కూడా స్పందిస్తూ ఆరైన్ మరియు గవర్నమెంట్ సర్వే ని పంపించి సమస్య పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బాచుపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండాల సురేష్ కొంతం అంజి రెడ్డి మద్దెల శ్రీశైలం ఎగిరిశెట్టి నరేష్ ఎగిరిశెట్టి రాజు శేఖర్ గుప్తా కృష్ణ యాదవ్ మధ్యల రమేష్ మద్దెల రవి మద్దెల అశోక్ పెద్దిగాని చెన్నయ్య ఆనిగౌని యాదగిరి గౌడ్ కొంతమంది మధుసూదన్ రెడ్డి ఎగిరిశెట్టి అనంత్ ఇటమోని వెంకటేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# అక్టోబర్ 30 లోపు బ్యాంకు గ్యారంటీలను అందజేయాలి



- రైస్ మిల్లర్లు అక్టోబర్ 30 లోపు బ్యాంకు గ్యారంటీలను అందజేయాలి.
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ .

**నేటి సాక్షి ప్రతినిధి వికారాబాద్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బ్యాంకు గ్యారంటీలు, అగ్రిమెంట్లు, ఖరీఫ్ కు సంబంధించిన సీఎంఆర్ తదితర అంశాలపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు అందరూ 100 శాతం బ్యాంకు గ్యారంటీ లతో పాటు అగ్రిమెంట్లను అందజేయాలన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ ను నవంబర్ 12 లోపు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో లక్ష 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యము వస్తుందని అంచనాలతో మిల్లర్లు సిద్ధంగా ఉండాలని అందుకు అనుగుణంగా ఏర్పాటు సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్ జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలేశ్వర్ గుప్త, శ్రీధర్ రెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లు, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన బ్లాక్ స్థాయి క్రీడ పోటీలు



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 25) :** కేంద్ర యూత్ మరియు క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ మై భారత్ మరియు యువ తరంగ్ యూత్ ఆధ్వర్యంలో ధర్మారం మండలం నందిమేడారం బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్ రావు, మండల వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజుకుమార్, యువ తరంగ్ యూత్ అధ్యక్షుడు బండవరం సుమన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. వాలీబాల్ లో కమ్మరి ఖాన్ పేట, కబడ్డిలో బంజేరుపల్లి జట్లు విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజర్ రేషవేణి మహేష్, యువ తరంగ్ యూత్ ప్రతినిధులు బొమ్మగాని సతీష్, జుర్రు సతీష్, గుమ్ముల సతీష్ పాల్గొన్నారు.

# నేరం చేస్తే శిక్ష తప్పదు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్-ఐపీఎస్



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** నేర నియంత్రణలో న్యాయస్థానాలలో న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ తెలిపారు.ఈ సంవత్సరం (జనవరి నుండి అక్టోబర్ వరకు) కాలంలో జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో 83 కేసుల్లో తీర్పులు వెలువడగా వాటిలో 92 మంది నేరస్తులకు జైలు శిక్షలు మరియు జరిమానాలు విధించబడ్డాయని ఎస్పీ వివరించారు.న్యాయస్థానాల ద్వారా విధించబడిన జైలు శిక్షల వివరాలు హత్య కేసు లో 20 మంది నిందితులకు జీవిత ఖైదీ విధించడం జరిగింది.20 సంవత్సరాల జైలు శిక్ష 05 మంది నిందితుల కు, 10 సంవత్సరాల జైలు శిక్ష 05 మంది నిందితులకు, 7 సంవత్సరాల జైలు శిక్ష 09 మంది నిందితులకు, 5 సంవత్సరాల జైలు శిక్ష 03 మంది నిందితులకు,4 సంవత్సరాల జైలు శిక్ష ఒకరికి విధించడం జరిగింది. 3 సంవత్సరాల జైలు శిక్ష 08 మంది నిందితులకు, 2 సంవత్సరాల జైలు శిక్ష 09 మంది నిందితులకు, 1 సంవత్సరాల జైలు శిక్ష 06 మంది నిందితులకు విధించడం Directly. Below One Year 26 మంది నిందితులు ఉన్నారు.

# వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ఐటి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా...

## సామి రెడ్డి రామచంద్రారెడ్డి నియామకం..!



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురు కుప్పం :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌లను నియమించారు. ఆ మేరకు జోన్ -4 కింద ప్రకాశం, ఎస్‌పీఎస్ నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఐటి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని ఆళ్ళమడుగు గ్రామానికి చెందిన సామిరెడ్డి రామచంద్ర రెడ్డిని నియమించారు. ఈ నేపథ్యంలో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడటంతో పలువురు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సామి రెడ్డి రామచంద్రారెడ్డి కి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవీ బాధ్యతలు అప్పగించేందుకు సహకరించిన మాజీ ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి నియోజకవర్గ ఇంచార్జి కృపా లక్ష్మీ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , ఎంపి మిథున్ రెడ్డి లకు, కృతజ్ఞతలతో రుణపడి ఉంటాను అదేవిధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నావంతు కృషి చేస్తాను వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా, గంగాధర నెల్లూరు ఇంచార్జీ కృపా లక్ష్మీ ని ఎమ్మెల్యే గా గెలిపించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కష్టపడి గెలుపిస్తామని అన్నారు

# అనుమానాస్పద స్థితిలో ఆటో దగ్ధం



**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి అక్టోబర్ 25 :** నల్లబెల్లి మండలం ముచింపుల గ్రామంలో అర్ధరాత్రి అనుమాదాస్పద రీతిలో ఒక ఆటో అగ్నిప్రమాదానికి గురైంది. మచ్చిక మహేష్ అనే ఆటో డ్రైవర్ శుక్రవారం సాయంత్రం సుమారు రాత్రి 11 గంటల సమయంలో రోజు కిరాయిలు కొట్టే విధంగానే నడుపుకుంటూ వచ్చి ముచ్చింపుల గ్రామంలో తన ఇంటి పక్కన ఉన్న హనుమాన్ గుడి ముందువున్నా రేకుల కింద నిలిపాడు. శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో భారీ మంటలు , పొగ రావడం చూసిన చుట్టుపక్కల ఉన్న స్థానికులు ఆటో కాల్తోందంటూ మహేష్ కు ఫోన్ చేసి తెలపగా వెంటనే వచ్చిన మహేష్ చుట్టుపక్కల ఉన్న స్థానికుల సహాయంతో బడ్జెట్లతో నీళ్లు చల్లడంతో మంటలను ఆర్పినప్పటికీ ఆటో మొత్తం దగ్ధమైనట్టు, బ్యాటరీ వేడికి షార్ట్ సర్క్యూట్ అయిందనుకుంటూ.ఈ ఘటనపై బాధిత మహేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

- **చంద్రగిరి మండలం పరిధిలోని ఐతేపల్లి - రంగంపేట రోడ్డు మార్గంలోని పులితివారిపల్లి బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది. గత కొన్నేళ్లుగా అయితే పల్లి రంగంపేట రోడ్డులోని పులితివారిపల్లి బ్రిడ్జి మరమ్మతులు చేపట్టని గత పాలకులు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సుమారు 14.60 కోట్ల రూపాయలతో నూతన బ్రిడ్జి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. 2025 సంవత్సరంలో నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలలో చంద్రగిరి నియోజకవర్గంలోని శిథిలావస్తుకు చేరుకున్న బ్రిడ్జిలను స్థానంలో నూతన బ్రిడ్జిలో ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారిని కోరిన ఎమ్మెల్యే గారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే నిధులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పులితివారిపల్లి బ్రిడ్జి వద్ద జెసిబి ద్వారా పూడికను తీస్తున్న అధికారులు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే గారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- **వర్షాల నేపథ్యంలో అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండండి.**
- **సాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్లు 0877 - 2256776, 9000822909 సంప్రదించండి.**
- **లోతట్టు ప్రాతాలు, అండర్ బ్రిడ్జిలను పరిశీలించిన కమిషనర్ ఎన్. మౌర్య.**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో వర్షాలు కురుస్తున్న తరుణంలో నగరంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే సాయం అందించేందుకు అన్ని విభాగాల అధికారులు అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్, జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో నగరంలోని అండర్ బ్రిడ్జిలతో పాటు మధురా నగర్ తదితర ప్రాంతాలను నగరపాలక సంస్థ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అక్టోబర్ 26 నుండి 30 వ తేదీ వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సాయం అందించేందుకు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యాలయంలో 24గంటల పాటు టోల్ ఫ్రీ నంబర్లు 0877 - 2256776, 9000822909 లో అందుబాటులో ఉంటారని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామని, అక్కడే వసతి, ఆహారం పదారతాలు అందిస్తారాణి తెలిపారు. వర్షాల వలన త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది కాబట్టి, నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహించి, క్లోరినేషన్ చేయాలనీ తెలిపారు. ఎక్కడైనా నీటి కలుషితం జరిగితే సరఫరా ఆపి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ప్రజలు కాచి వాడగట్టిన నీరు తాగాలని తెలిపారు. ఎక్కడైనా రోడ్లు గుంతలు పడితే, వెంటనే పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మురికినీటి డ్రైనేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి నీరు రోడ్లపైకి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మ్యానహోల్ ఓపెన్ చేసిన ప్రాంతాల్లో ను, అండర్ బ్రిడ్జిల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అండర్ బ్రిడ్జిల వద్ద వర్షపునీరు ఆగకుండా మోటార్లతో నీరు పంపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపైన చెత్త కుప్పలు, అక్కడ ఉన్న బురద తొలగించి బ్లీచింగ్ చల్లాలని తెలిపారు. ఎక్కడైనా చెట్లు పడేలా ఉన్నా, విద్యుత్ అంతరాయం ఏర్పడినా కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని తెలిపారు. పురాతన భవనాల్లో నివాసం ఉండొద్దని ప్రజలకు సూచించారు. నగరపాలక సిబ్బంది రైన్ కోట్లు, రేడియం స్టిక్కర్ జాకెట్లు ధరించి విధులు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని పాదయాత్ర

**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్) అక్టోబర్ 25:** ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి, త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో పాల్గొనాలని ఆశిస్తూ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మల్లికార్జున్ శనివారం సూరారం గ్రామం నుండి దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. శనివారం కాలినడక వెళ్లి సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షేటిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కాలినడకన వెళుతున్న మల్లికార్జున్ ను ఘనంగా స్వాగతించి, పూలమాలలు వేసి ఆయన వెంట పాదయాత్ర చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి ప్రజాసేవ లోకి రావాలని కోరుతూ కాలి నడకన వెళుతున్న మల్లికార్జున్ ను పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, మాజీ సర్పంచ్ బియ్యాల సుధాకర్, మాజీ వైఎస్ ఎంపీపీ పెండెం రాజు, మైనారిటీ సీనియర్ నాయకులు మహ్మద్ షేక్ అలీ, కాంగ్రెస్ నాయకులు లింగంపెల్లి తిరుపతి, సురేందర్, తదితరులు పాల్గొన్నార



# మహిళలు భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు పూజలు



- **చిట్టత్తూరు గ్రామంలో మహిళలు భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు పూజలు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** రామచంద్రపురం మండలం లోని గ్రామాలలో మహిళలు శనివారం నాగల చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. దీపావళి పండుగ నుంచి వచ్చే ఐదవ రోజు చవితి రోజు నాగల చవితి పండుగ చేయడం పురాణ ఆనవాయితీ, ప్రతి ఒక్క మహిళ తమ సౌభాగ్యం, కుటుంబ క్షేమం, వంశాభివృద్ధి కోసం భక్తిశ్రద్ధలతో త్రిమూర్తులలో ఒకరైన మహావిష్ణువుకి వాసుకి దేవతక, శివుడి మెడలో నాగేంద్ర దేవుడుగా, నాగదేవతంలో విశిష్టుడైన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి రూపమైన రోజుగా నాగల చవితి రోజున మహిళలు శ్రేష్టంగా పాలు విశేష సుగంధ ద్రవ్యాలతో పూజలు చేసి పండ్లు పరమాన్నాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు . సికె పల్లి పంచాయతీ గ్రామంలో మహిళలు గ్రామదేవత నాగాలమ్మ తల్లికి, శ్రీ మహావిష్ణు స్వరూపమైన రావి చెట్టుకి గ్రామ ప్రజల శ్రేయస్సు కొరకు, కుటుంబాల శ్రేయస్సు కొరకు ఉదయం నుంచే ఉపవాసంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

# రెచ్చిపోతున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దొంగలు

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం**



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట (బి. ఆర్. నాయక్ ) అక్టోబర్ 25 :** నరసింహుల పేట మండల పరిధిలో అజ్మీర తండా గ్రామం సమీప బంజర చెరువు వద్ద 25 కెవి విద్యుత్ ట్రాన్స్ఫారంపై కాపర్ దొంగతనం జరిగింది. వరుసగా జరుగుతున్న ఇలాంటి దొంగతనాలతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్ వైర్లను దొంగలిస్తున్న ఘటనలు తరచూ జరుగుతున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు పట్టించకపోవడం ప్రజల్లో ఆ సహాయాన్ని రేకిస్తుంది. దీని కారణంగా పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా దెబ్బతిని రైతులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికులు వెంటనే చర్యలు తీసుకొని దొంగతనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి సంబంధిత అధికారుల ను డిమాండ్ చేస్తున్నారు.

# ఆగమయ్య చిత్రపటానికి నివాళులర్పించిన కేంద్రమంత్రి

**అందెల ఆగమయ్యకి నివాళులు అర్పించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 25 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ మండల కేంద్రంలోని...రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తండ్రి అందెల ఆగమయ్య ఇటీవల స్వర్గస్తులయ్యారని తెలిసి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అందెల శ్రీరాములు నివాసానికి చేరుకొని ఆగమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ , రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.

# అక్రమంగా తరలిస్తున్న పీడియోస్ బియ్యం పట్టివేత



**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా కొల్చారం :** మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో కొల్చారం మండలం పోతన్‌శెట్టిపల్లి గ్రామ పరిధిలోని ఎడుపాయల టీ-జంక్షన్ వద్ద, అక్రమంగా తరలిస్తున్న 370 పీడీఎస్ బియ్యం సంచులు (ప్రతి సంచి 50 కిలోలు) తీసుకెళ్తున్న ఒక డీసీఎం వాహనాన్ని ఆపి పట్టుకున్నారు. పట్టుబడిన వాహనం మరియు బియ్యం సంచులను కుల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఇటువంటి చర్యలపై ఎల్లప్పుడూ పోలీసుల నిఘా కొనసాగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
26 అక్టోబర్ 2025


# ఉప్పరపాలెం గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతా

- బల్ల కట్టును ప్రారంభంలో ఎమ్మెల్యే ఏలూరి
- ఎమ్మెల్యే ఏలూరికి గ్రామస్తుల అపూర్వ స్వాగతం
- త్వరలో ఆర్ అండ్ బీర్ రోడ్డు నిర్మాణం చేపడతా
- అంతర్గత,స్మశాన వాటిక రోడ్డు నిర్మాణం చేపడతా
- ప్రజలకు ఎమ్మెల్యే ఏలూరి హామీ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా,(పర్చూరు):** ఉప్పరపాలెం గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని ,గ్రామంలో అవసరమైన మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం గ్రామంలోని కృష్ణ వెస్టన్ డెల్టా కాలుపై గ్రామస్తుల సౌకర్యార్థం రూ 10 లక్షలతో ఏర్పాటు చేసిన బల్ల కట్టును ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో గ్రామానికి ఆర్ అండ్ బీ R&B రోడ్డు నిర్మాణం చేపడతామని, అంతర్గత రోడ్లు, స్మశాన వాటిక రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు.పర్చూరు మండలంలోని చెరుకూరు ఉప్పరపాలెం గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బల్ల కట్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఏలూరి కి ఘన స్వాగతం పలికారు. పూల హారాలతో, మంగళవాద్యాలతో గ్రామంలో జయజయ ధ్వానాలువమోగాయి.గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది

ఎమ్మెల్యే ఏలూరి పర్యటనతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. గ్రామంలో సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి హామీ ఇవ్వడంతో ప్రజలు పెద్ద ఎత్తున జై ఏలూరి అంటూ నినాదాలు చేశారు. పెద్దలు, మహిళలు, యువతతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన విద్యకు పెద్దపీట..విద్యార్థుల సంక్షేమం లక్ష్యం



- రూ.5.30 కోట్లతో భవన నిర్మాణ పనులకు శ్రీకారం
- గిరిజన గురుకుల పాఠశాలకు కొత్త వసతులు
- నాణ్యత వేగవంతం తో పని చేయాలని సూచన శంకుస్థాపన చేసిన , జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే ఏలూరి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధి దిశగా మరో అడుగు పడింది. గిరిజన విద్యకు పెద్దపీట వేస్తూ కూటమి సర్కారు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతుంది. దీనిలో భాగంగా పర్చూరు నియోజకవర్గ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలురు)లో రూ.5.30 కోట్ల వ్యయంతో అదనపు వసతుల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శంకుస్థాపన చేశారు. గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక నేతల హర్షధ్వానాల మధ్య శంకుస్థాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విద్యార్థుల భవిష్యత్‌కి పెట్టుబడి:ఎమ్మెల్యే ఏలూరి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని దీనిలో భాగంగా సదు–పాయాల విస్తరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ గురుకుల పాఠశాలలు గ్రామీణ మరియు అట్టడుగు వర్గాల పిల్లలకు విద్యా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఆధునిక తరహా తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డైనింగ్ హాల్, హాస్టల్ గదులు వంటి సౌకర్యాలు ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించబడనున్నాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో పనులు వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. గిరిజన విద్యకు ప్రాధాన్యం:కలెక్టర్ వినోద్ కుమార్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా గురుకుల పాఠశాలల అభివృద్ధి చేపటి ్టందన్నారు.ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత విద్యార్థులకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడుతు ందన్నారు. బడికి వెళ్లే పిల్లలకు అమ్మకువందనం పథకం ద్వారా సంవత్సరానికి రూ.15 వేలు తల్లి బ్యాంక్ ఖాతాకు జమచేస్తుందని తెలిపారు. బడికి వెళ్లే ప్రతి విద్యార్థి కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్టును అందజేస్తుందని మధ్యాహ్నం నాణ్యతమైన భోజనం పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న గిరిజన విద్యార్థులు అందరు బాగా చదువుకోవలన్న ఉద్దేశంతో ఇక్కడ సుమారు రూ.530 లక్షలతో వసతి గృహంకు అదనపు గదులు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. తొలుత విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాల కార్పోరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ , మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు , డిఆర్డిఏపిడి లవన్న, తాసిల్దార్ బ్రహ్మయ్య, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షంషుద్దీన్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్, ఆర్టిడి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణ, డిసీ చైర్మన్ పొద వీరయ్య, నాయుడు హనుమంతరావు, రంగయ్య, డిఇ సృజన, పాఠశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

# పురాతన జైన విగ్రహాలను పరిరక్షిస్తాం

- ఎల్లకొండ గ్రామంలోని శివ పార్వతుల దేవాలయంలో ఉన్న పురాతన జైన విగ్రహాలను పరిరక్షిస్తాం
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం పరిధిలో నీ ఎల్లా కొండా గ్రామం లో శివాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి శివ పార్వతుల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో ఉన్న వందల ఏళ్ల నాటి జైన విగ్రహాలను పరిశీలించిన అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ..ఎంతో ప్రాముఖ్యత ఉన్న జైన విగ్రహాలు పూజకు నోచుకోకుండా ఉండిపోవడం బాధాకరమని అన్నారు. గ్రామంలో జైన మతస్థులు లేకపోవడం,ఆ విగ్రహాలకు పూజ విధానాలు జైన్ల పద్ధతి లో ఉంటాయన్నారు. అందువల్ల ఆ విగ్రహాల ప్రాముఖ్యతను అందరికి తెలిసేలా జైన మతస్థులు ఉన్న చోటికి లేదా హైద్రాబాద్ కు తరలిస్తే బాగుంటుందని, జైన మతస్థులు ఉండే చోట ఆ విగ్రహాలు ఉంటె వారి పద్ధతి ప్రకారం ప్రక్షాళన చేసి పూజలు నిర్వహిస్తారని, అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.ఇందుకు గ్రామ పెద్దలు స్పందిస్తూ అతి పురాతన దేవాలయము అయినందున విగ్రహాలను తరలించరాదని కలెక్టర్ ను కోరారు.చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు జైన్ విగ్రహాల నిర్వహణకు కృషి చేయాలని కల్లెక్టర్ ను కోరారు. అనంతరము గ్రామ పరిసరాల్లో ఉన్న పురాతన దేవాలయాన్ని, ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న జైన్ మతస్థుల విగ్రహాలను పరిశీలించారు.ఈ కార్యక్రమమలో ఏం పి డి ఓ అనురాధ , తహసిల్దార్ బుచ్చయ్య, ఆలయ చైర్మెన్ పటోళ్ళ భరత్ రెడ్డి, గ్రామ ప్రజలు, తదితరలు పాల్గొన్నారు.


# పేదింటి ఆడబిడ్డకు పుస్తె, మెట్టెలు పంపిణీ

- డోనేషన్ డూ ఫర్ నేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పుస్తే మట్టెలు అందజేశారు.



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 25 :** పేదింటి ఆడబిడ్డకు పుస్తె,మెట్టెలు పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. మర్కూక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన సోమొల్ల సాయిలు లలిత చిన్న కుమార్తె పెళ్లి సందర్భంగా గ్రామానికి చెందిన డోనేషన్ డూ ఫర్ నేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పుస్తే మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నరేష్ రెడ్డి, పండరి, బిక్షపతి, రామ్మోహన్ రెడ్డి, అజీజ్, (అజ్జు), గణేష్, కనకయ్య,నర్సిములు, శ్రీశైలం, సత్యం, కర్ణకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాలో చిరుత పులి మృతి



**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 25, :** నారాయణపేట జిల్లాలోని పేరపల్ల ప్రాంతంలో శనివారం ఒక చిరుత పులి మృతి చెందినట్లు గ్రామస్తులు వివరించారు. పులి మృతి చెందిన విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారాన్ని అందించారు. నారాయణపేట జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ కమల్ పులి మృతి చెందిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పులి మృతి పై విచారణ కొనసాగిస్తామని ఫారెస్ట్ అధికారి వివరించారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు




**నేటి సాక్షి, కొడిమ్యాల అక్టోబర్ 25.శనివారం :** జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండల కేంద్రంలో గంజాయి అమ్ముతున్నాడన్న పక్క సమాచారం మేరకు తేదీ 24-10-2025 రోజు రాత్రి సమయంలో కొడిమ్యాల గ్రామ శివారులో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కి సమీపంలో గంజాయి కలిగి ఉన్న 1. చర్ల రఘురాం అలియాస్ లక్కీ తండ్రి అంజయ్య, 21సం. కులం: మాల, శనివారం పేట గ్రామం.2. గుమ్మడి దారి ఆదిత్య. తండ్రి రాజేశం, 19సం. కులం కుమ్మరి, గ్రామం కొడిమ్యాల.అను ఇద్దరిని కొడిమ్యాల ఎస్ఐ సౌడం సందీప్. తన యొక్క సిబ్బందితో కలిసి పట్టుకొని విచారించి వారి వద్ద నుండి 70 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుకోవడం జరిగింది. చర్ల రఘురాం గంజాయిని బల్హార్ష మహారాష్ట్ర పట్టణం లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగింది. అని విచారించగా తెలిపినాడు. ఇ విషయంపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఎస్సై దర్యాప్తు ప్రారంభించడం జరిగినది.

# జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

### మాజీ సర్పంచ్ నరేష్ గుప్తా



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 25 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం ఖాయమని మాజీ సర్పంచ్ నరేష్ గుప్త పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు తథ్యమన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్నారని ఎవ్వరి నోట విన్న గులాబీ ముచ్చటనే వినిపిస్తుం దన్నారు. కాంగ్రెస్ ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసిన కుట్రలు కుతంత్రాలు పన్నిన బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపును అడ్డుకోలేరన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు చాలా తెలివిమంతులని ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు అన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ప్రజలు ఓటర్లు ఉప ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మానవీయ పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
ఆదివారం
26 అక్టోబర్ 2025

# చివరి గింజ వరకు కొంటాం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రలు ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి



**నేటి సాక్షి (భూమయ్య మెదక్ జిల్లా నర్సాపూర్ :** ప్రభుత్వం వరి ధాన్యం చివరిగింజ వరకూ కొనుగోలు చేస్తుందని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి స్పష్టం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలంలోని కొంతన్ పల్లి, ఉసిరిక పల్లి, రత్నాపూర్, సీతారాం తండా, అల్లిపూర్ మరియు పిల్లుట్ల, గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట ఉత్పత్తులను దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం తూకంలో అధికంగా తరుగు తీసుకుంటే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం విక్రయి ంచేందుకు ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సిఎస్చైర్మన్ చింతల వెంకట రామిరెడ్డి, సీఈఓ మధు యాదవ్, పి ఎ సిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బండారి గంగాధర్, సోనీ రావినాయక్ , పి ఎ సిఎస్ డైరెక్టర్ ఏ ఈ ఓఅంజిరెడ్డి,హౌటింట గౌడ్, ఏ ఈ ఓ వందన మౌనిక రాము , నాయకులు, పెద్ద ఎత్తున రైతులు వివిధ గ్రామల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం కృషి ఫలితంగా ట్రాన్స్పర్ ఆర్డర్లకు మోక్షం

- ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వెల్లడి.



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** సింగరేణిలో ఉన్న ట్రాన్స్ఫర్ పాలసీని మార్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) పలు మార్లు యాజమాన్యం తో చర్చించి ఒప్పించి కార్మికుల వ్యక్తి గత, మ్యూచ్వల్, స్పౌస్, హెల్త్ గ్రౌండ్ ప్రాతిపదికన ఈ రోజు 114 మందికి ట్రాన్స్ఫర్ ఉత్తర్వులు ఇప్పించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికులు ఎవరైతే పని చేస్తున్న ప్రదేశంలో 3 సం. ల సర్వీస్ ఉండి ఖాళీ ఉన్న ప్రాంతానికి ట్రాన్స్ఫర్ కోరుకున్న మ్యూచ్వల్ ట్రాన్స్ఫర్ పెట్టుకున్న వారికి, స్పౌస్ కేస్ లో ఖాళీలను బట్టి, అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖాళీలు ఉన్న ప్రాంతానికి ట్రాన్స్ఫర్ కోరిన వారికి శనివారం సింగరేణి యాజమాన్యం ట్రాన్స్ఫర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ట్రాన్స్ఫర్ పాలసీలో మ్యూచ్వల్ ట్రాన్స్ఫర్ కి కూడ మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధన ఉండేదని, ప్రస్తుతానికి మూచ్యువల్ ట్రాన్స్ఫర్ పై 3 సంవత్స రాల నిబంధనను, స్పౌస్ కేసు ఖాళీల ప్రాతిపదికన వీటిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించి, కూడా ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా డైరెక్ట్ ట్రాన్స్ఫర్స్ మూడు సంవత్సరాలు దాటిన ఖాళీల ప్రాతిపదికన కూడ ట్రాన్స్ఫర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ విదంగా ట్రాన్స్ఫర్ ఆర్డర్లు ఏఐటీయూసీ కృషి ఫలితంగా విడుదల ఐనాయని ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి కరోనా లాంటి ప్రమాదకరం



- ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య

**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 :** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఏఐసీసీ, టీపీసీసీ, మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 15వ డివిజన్లో ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాల్ నింగని జంగయ్య ఆధ్వర్యంలోలి ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది, ఉన్న ఓట్లని తీసేసి లేని ఓట్లని చేర్చే విధంగా వివిధ రాష్ట్రాల నుంచి జనాలని తీసుకొచ్చి ఎక్కడైతే ఎన్నికలు ఉంటాయో అక్కడ దొంగ ఓట్లను చేర్చుతున్నారు అని ఎద్దేవా చేశారు. కావున ఎన్నికల సంఘం మొత్తం బిజెపి కనుసన్నల్లో పనిచేస్తోంది. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భావించినప్పటికీ నాలుగు నెలల్లోనే ఒక కోటి దొంగ ఓట్లను చేర్చిన ఘనత బిజెపి పార్టీకి దక్కిందని అని ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్నింగని జంగయ్య గారు విమర్శించడం జరిగింది. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఓట్ల దొంగతనం జరిగిందని లేకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యే వారిని అనడం జరిగింది. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా ప్రజలందరూ ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ఉద్యమంలో భాగం కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్,సీనియర్ నాయకులు నిరుడు శ్రీరాములు,జనరల్ ఎస్సీ డిపార్ట్మెంట్ సెక్రెటరీ కప్పటి ఆంజనేయులు,బి.ఎమ్.సి ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ ఎర్ర సురేందర్,జనరల్ సెక్రెటరీ బోర్ర రమేష్,మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగదేవపూర్ బస్టాండ్లో సౌకర్యాలు కరువు...!

- నిరుపయోగంగా మరుగుదొడ్లు,మూత్రశాలలు
- తాగునీరు లేక ప్రయాణికుల అవస్థలు
- జగదేవపూర్ ఆర్టీసీ బస్టాండ్లో సమస్యల తిష్ఠ
- వసతులు కల్పించాలంటున్న ప్యాసింజర్లు...!




**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 25 :** జగదేవపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి, మండల కేంద్రంలో ప్రయాణికుల రవాణా సౌకర్యర్థం మూడు సంవత్సరాల కిందట కొత్త బస్టాండ్ నిర్మించారు. ఈ బస్టాండ్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, బస్టాండ్ లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లు మూత్రశాలలు నిరుపయోగంగా మారాయి, దీంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు , ఇది పరిశు భ్రత మరియు ఆరోగ్యం పరంగా కూడా సమస్యలను కలిగిస్తుంది,అలాగే బస్టాండ్ లో తాగునీటి సౌకర్యం లేదు, కూర్చోవడానికి బెంచీలు లేవ్వు మంచినీటి సౌకర్యం లేదు, ఎన్నో సమస్యలతో ప్యాసింజర్లు శతమాతమవుతున్నారు. జగదేవపూర్ మీదుగా ప్రజ్ఞాపూర్ గజ్వేల్ హైదరాబాద్ సిద్దిపేట కరీంనగర్, కొండపోచమ్మ కొమురవెల్లి భువనగిరి యాదగిరిగుట్ట ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రయాణాలు చేస్తుంటారు. నియోజకవర్గంలోని దినదిన అభివృద్ధి చెందుతూ కేంద్ర బిందువైన జగదేవపూర్ మండలంలో ప్రయాణం కోసం నిర్మించబడిన బస్టాండ్ లో మాత్రం ప్రజలకు కనీస తాగునీరు కూర్చునేందుకు బెంచీలు కూడా లేని పరిస్థితి ,బస్టాండు నిర్మాణ సమయంలో నిర్మించిన మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మించి అర్ధాంతరంగా వదిలేశారు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణికులు మండిపడుతున్నారు, అంతేకాకుండా బస్టాండ్ ఆవరణలో ప్రైవేటు వాహనదారులు ఇష్టం వచ్చినట్టు పార్కింగ్ చేయడంతో బస్సులు తిరిగేందుకు వీలు లేకుండా పోయి డ్రైవర్లు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు, రాత్రి వేళల్లో మందు బాబులు మద్యం సేవించి బస్టాండ్ లో సీసలు వాటర్ ప్యాకెట్లు వేసి వెళ్తున్నారు. సంస్థకు ప్రయాణికులే దేవుళ్ళు అంటూ ప్రచారం చేసే అధికారులు బస్టాండ్ లో నెలకొన్న సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదు.. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు..

# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టండి

తాసిల్దార్ లోకనాథం పిళ్ళై



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని ఎస్ఆర్ పురం మండల తాసిల్దార్ లోకనాథం పిళ్ళై అన్నారు. శనివారం ఎస్ఆర్ పురం తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మే-రకు మండలంలో తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామస్థాయి అధికారులకు సూచించారు. గ్రామస్థాయి అధికారులు వీఆర్వో, కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వాగు వంకల వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశాలను జారీ చేశారు. అదేవిధంగా మండలంలో ప్రజా నష్టం కలిగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

# నివారణ చర్యలతో మిర్చి పంటను కాపాడుకోవచ్చు..

ఉద్యాన అధికారి పి అపర్ణ..

**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 25 :** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరపలో వచ్చు తెగుళ్లకు నివారణ చర్యలు చేపట్టాలని పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి అపర్ణ ఒక ప్రకటనలో రైతులకు సూచించారు.. ముఖ్యంగా మిరప వేరు కుళ్ళు వచ్చే అవకాశం ఉంది . దీని నివారణ చర్యల్లో ముఖ్యమైనది 1.నీటి యాజమాన్యం ఈ చర్యలో ఎక్కువ నీటి తడులు ఇవ్వకుండా ఉండాలి. 2.వేరుకుళ్ళుతో ఎండిపోయిన లేదా చనిపోయిన మొక్కలను వెంటనే వేళ్ళతో సహా తీసివేయాలి .. 3. 200 లీటర్ నీటిలో 5 కేజీ ట్రైకోడర్మా విరిడే , 3 కేజీ సూడోమోనస్ , 10 కేజీ బెల్లం కలిపి 24 గంటల తర్వాత అన్ని మిరప మొక్కల పాదులు తడుపుకోవాలి. 4.కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రామ్ , కోసైడ్ కాపర్ 2 గ్రాముల లీటర్ నీటిలో కలిపి లేదా రోకో 2గ్రామ లీటర్ నీటిలో పిచికారీ చేయాలనీ సూచనలు చేశారు.. పైన తెలిపిన నివారణ చర్యలతో మిర్చి పంటను కాపాడుకోవచ్చనీ తెలిపారు..

# ఎన్టీవీ రిపోర్టర్ నిజాయితీ...

మూడున్నర లక్షలు విలువ చేసే బంగారం తిరిగి అప్పగింత...



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి శిల్పరామంలో ఉదయం వాకింగ్ చేస్తున్న ఏన్టీవీ రిపోర్టర్ కార్తీక్ కు దొరికిన రెండున్నర సవరాల బంగారు బ్రాస్ లెట్ ను గంటన్నర పాటు ఆరా తీసి....అది ఓ పెళ్ళి బృందానికి చెందినది గుర్తించి బంగారాన్ని రోహిత్ ,వెంకీ అనే యువకులకు అప్పగించి తన నిజాయితీని చాటుకని అందరికి ఆదర్శంగా నిలిచారు పెరిగిన బంగారం ధరల నేపథ్యంలో మూడున్నర లక్షలు విలువ చేసే బంగారం తిరిగి ఇచ్చిన యువకులకు కృతజ్ఞతలు తెలిపిన పెళ్ళి కోడుకు,వారి కుటుంబ సభ్యులు అభినందిస్తూ శాలువాతో సత్కరించిన వాకర్స్ ...

# ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

సాధ్యమైనంత త్వరగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తా



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి :** తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి.....ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే విని.ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేస్తా అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయలలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన వారి సమస్యను విన్న ఎమ్మెల్యే గారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
26 అక్టోబర్ 2025


# భారీ వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం..

- భారీ వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన..
- బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉ పేందర్ రెడ్డి ..



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 25 :** ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను శనివారం జిల్లా బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, బద్దం వెంకట రెడ్డి తో కలిసి పరిశీలించారు.. జక్కేపల్లి , పేరిక సింగారం రెవెన్యూ గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా కురు-స్తున్న భారీ వర్షాలు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. కూసుమంచి మండల పరిధిలోని రైతులు వర్షాల కారణంగా కోలుకొని విధంగా నష్టపోయారు. పత్తి పంట, మిర్చి పంటలతో పాటు చేతికి వచ్చిన వరి పంట నేలమట్టం కావడంతో పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు కౌలు రైతులు ఎకరాకు నలభై వేల రూపాయల కౌలు, యాభై వేల రూపాయలు పైచిలుకు పెట్టుబడి పెట్టడం వలన వారు తీవ్రంగా నష్టపోయి అప్పులు ఊబిలోకి పోయారు అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించి సంబధిత అధికారులతో పంట నష్టం సర్వే చేయాలని, ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన పంటకు ఎకరాకు యాభై వేల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ అధికారిని రామడుగు వాణితో చరవాణి ద్వారా వర్షాలతో దెబ్బతిన్న వరి పొలాలను విషయము తెలియజేశారు.. వెంటనే స్పందించి భారీ వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడం జరిగినది అని తెలిపారు. ఏఓ రామడుగు వాణి దెబ్బతిన్న పంట పొలాలను మరొకసారి ఉన్నత అధికారులతో కలిసి పర్యటించి నివేదిక అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులు బద్దం వెంకట రెడ్డి, అజ్మీరా మల్సూరు, రామిని శ్రీనివాస్ రెడ్డి, కొత్త రజనీకాంత్ రెడ్డి, బానోత్ నాగేశ్వర్ రావు రైతులు ఉన్నారు.

# ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలి



- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీ.ఈ.ఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.వో హకీమ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# డయల్ 100 ఫిర్యాదుల పై తక్షణమే స్పందించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) అక్టోబర్ 25 :** డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వ విద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండిరగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కఠినంగా వ్యవహారిస్తూనే వారి కదలికలు, స్థితి గతులపై నజర్ పెట్టాలని, గత కొద్ది కాలంగా రౌడీ షీటర్లు స్థానికంగా లేకుంటే, అతను ప్రస్తుతం నివాసం వుంటున్న ప్రాంతానికి చెందిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని చోరీలకు పాల్పడిన నిందితులతో పాటు, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని సైబర్ నేరాల్లో కేవలం బాధితులు నష్టపోయిన సొమ్మును తిరిగి ఇప్పించడమే కాకుండా, నిందితుడి పట్టుకొనేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలని, పొక్సో కేసుకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలన్ని గడువు లోపు పూర్తి చేయాలని రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ అధికారిగా ఎస్. ఐ స్థాయి అధికారి తప్పక విధులు నిర్వర్తించాలని, ట్రాఫిక్ పోలీసుల తరహాలోనే స్టేషన్ అధికారులు తమ పరిధిలో పెండింగ్ లో వున్న ట్రాఫిక్ జరిమానా దారులకు ఫోన్ చేసి జరిమానా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని చోరీ కేసుల్లో రికవరీ శాతాన్ని పెంచాలని, చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరె-స్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించు కోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించోద్దని, నేరాల నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతుల పై వివరాలు అందు బాటులో వుండాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని పోలీస్ స్టేషన్లలో ఆహ్లదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్ లో శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు ఈ సమావేశంలో ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ డిసిపి రాజ మహేంద్ర నాయక్, డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ , జనగాం ఏఎస్పీ చేతన్ నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి, తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# పిడుగుపాటుతో తీవ్రంగా గాయపడిన విద్యార్థి ని పరామర్శించిన మంత్రి




- ఎస్ సి హాస్టల్ విద్యార్థి హిమేష్ ని పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- మెరుగైన చికిత్సకు ఆదేశం - ఐదు లక్షల రూపాయల మంజూరు

**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ గత రెండు రోజుల క్రితం పిడుగుపాటుతో తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శనివారం సాయంత్రం సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న హిమేష్‌ను పరామర్శించారు. హిమేష్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులనుంచి అడిగి తెలుసుకున్న మంత్రి, మెరుగైన చికిత్స అందించాలంటూ వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు. "ఎంతటి ఖర్చైనా వెనకాడేది లేదు" అంటూ మంత్రి ఆసుపత్రి యాజమాన్యం ముందు స్పష్టంగా తెలిపారు.యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ పవన్‌కుమార్ గోరుకంటి తో మాట్లాడిన మంత్రి లక్ష్మణ్ హిమేష్ చికిత్సలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం వెంటనే రూ. 5 లక్షలు మంజూరు చేశారు.హిమేష్ పిడుగుపాటుతో గాయపడటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హిమేష్ తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, "ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది, కలత చెందవద్దు" అని మంత్రి భరోసా ఇచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీత గెలుపు ఖాయం

సంగిపేట్ నరేష్ కుమార్,



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయమని సంగిపేట్ నరేష్ కుమార్,అన్నారు శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతు చేశారు.ఉపఎన్నిక నేపథ్యంలో డివిజన్ పరిధిలోని బూత్‌లలో నిర్వహించిన గడపగడప ప్రచార కార్యక్రమంలో పాల్గొని జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం తిరిగి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని తెలిపారు. వారి వెంట నల్ల నాగిరెడ్డి ,బిక్షపతి చారి ఉన్నారు

# సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ విజయవంతం చేయాలి

అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్




**నేటి సాక్షి (పూరెళ్ల బాపు )జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న నిర్వహించే యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయాలనీ అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ కోరారు. ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి, మై భారత్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని ఆయన ప్రాచాహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉక్కు మనిషి సేవలను స్మరించుకోవాలని తెలిపారు.

# గుండారం దళితుల ఓట్లు విభజనపై ఆందోళన

ఓటర్లను ఒక్క వార్డులో చేర్చాలని మాల మహానాడు చైర్మన్ డిమాండ్



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండలం గుండారం గ్రామంలో దళితుల ఓట్ల విభజనపై తెలంగాణ మాల మహానాడు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో మొత్తం 152 మంది దళిత ఓటర్లు ఉన్నప్పటికీ, వారిని నాలుగు వార్డుల్లో చేర్చడం అన్యాయమని మాల మహానాడు చైర్మన్ ఎలుక దేవయ్య అన్నారు. దళితులు ఒకేచోట నివసిస్తున్నప్పటికీ, వారిని విడదీసి వేర్వేరు వార్డుల్లో చేర్చడం ఉద్దేశపూర్వక చర్యలా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. ఈ అంశంపై తక్షణ చర్య తీసుకుని దళితుల ఓట్లు ఒకే వార్డులో పొందుపరచాలని కోరుతూ బెజ్జంకి ఎంపీడీవోకు శనివారం వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి




రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) అక్టోబర్ 25 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితా లో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను కన్ఫామ్ చేస్తామని తర్వాత కేటగిరి సి, డి లను కేటగిరి మ్యాపింగ్ శనివారం కల్లా పూర్తి చేస్తామని, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలు పాటిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం మండలంలో గంజాయి పట్టివేత

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బుగ్గారం మండలంలోని వెల్గొండ గ్రామ శివారులో మోతే విగ్నేష్, కమలాపూర్ గ్రామం ధర్మపురి మండలం మరియు మోతె ఇంద్రకిరణ్ కమలాపూర్ గ్రామం ధర్మపురి మండలం అనే ఇద్దరు యువకులు గంజాయి తాగుతూ పట్టుబడడం జరిగింది. ఈ ఇద్దరు వ్యక్తుల నుంచి 80 గ్రాముల గంజాయి పట్టుకొని, NDPS చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నాం. అని ఎస్ ఐ తెలిపారు బుగ్గారం మండలంలో గంజాయి తాగిన, అమ్మిన కలిగి ఉన్న చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. గంజాయి గురించి సమాచారాన్ని పోలీసులకు అందించాలని ఎస్ ఐ జి సతీష్ తెలిపారు

# మరోసారి మానవత్వం చాటుకున్న నిశాంత్ రెడ్డి



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** నిరుపేద యువతి పెళ్లికి పదివేయిల రూపాయల ఆర్థికసాయం అందజేత. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెణుగుమట్ల గ్రామానికి చెందిన వోడ్నాల వినిత చిన్ననాడే తల్లిదండ్రులు ఇద్దర్ని కోల్పోయింది తనకి తన నానమ్మ లక్ష్మి అన్ని తానై చూసింది. వినితకి ఈ నెల 30వ తేదీన పెళ్లి కుదరగా తన మనవరాలి పెళ్లి చేసే స్తోమత తన వద్ద లేకా దాతల కోసం ఎదురు చూస్తున్నారని విషయం తెలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి స్పందించి వినితకి గ్రామ పెద్దల సమక్షంలో 10,000 రూపాయలు తన వివాహానికి అందచేయడం జరిగింది.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామం లో జరుగుతున్నటువంటి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్ తనిఖీ చేసారు పశువులలో వచ్చే సీసనల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహనా కల్పించారు. 250 కి పైగా పశువులకి టీకాలు వేయడం జరిగింది. పశువైద్యధికారి డాక్టర్ రవీందర్ సిబ్బంది రవీందర్, రాజశ్రీ, రవి, నిశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందుకున్న భవ్య రెడ్డి




**నేటి సాక్షి ,చేర్యాల :** గజ్వేల్ మండలం దాచారం గ్రామానికి చెందిన డాక్టర్ చేతి రెడ్డి భవ్య రెడ్డి అమెరికాలోని బోస్టన్ లో ఉన్న హార్వర్డ్ మెడికల్ "గ్లోబల్ క్లినికల్ స్కాలర్స్ రీసెర్చ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్" లో అత్యధిక మార్కులు సాధించి హార్వర్డ్ మెడికల్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందుకుంది.

# కమ్యూనిటీ పోలీసింగ్, అవగాహన కార్యక్రమాలు

- బెజ్జంకిలో కమ్యూనిటీ పోలీసింగ్, అవగాహన కార్యక్రమాలకు ప్రజల ఆదరణ
- సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, రోడ్డు భద్రత, గ్రామస్థుల చైతన్యంపై పోలీసులు అవగాహన




**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండల పరిధిలో శనివారం పోలీసులు పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవం-ణలో ఏఎస్ఐ ఓదయ్య ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం జరిగింది. ఇందులో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, మానవ అక్రమ రవాణా, బాల కార్మికత్వం వంటి సామాజిక సమస్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రజలు చట్టాలను గౌరవించి, నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. యువత సైబర్ మోసాలకు గురి



కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు కనకయ్య, సుధాకర్ రెడ్డి, రవి మరియు ప్రజలు పాల్గొన్నారు. ఇక వీరాపూర్ గ్రామంలో రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టకూడదని పోలీసులు సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వలన వాహనాలు జారి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులు సురక్షిత ప్రదేశాల్లోనే ధాన్యం ఆరబెట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా, రేగులపల్లి గ్రామంలో బెజ్జంకి ఎస్ఐ బోయిని సౌజన్య ఆధ్వర్యంలో "కనువిప్పు" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహిళా భద్రత, సామాజిక బాధ్యత, చట్టపరమైన అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.

**నేటి సాక్షి. కొడిమ్యాల అక్టోబర్ 25:** శనివారం జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ కొడిమ్యాల -పూడూరు చెప్యాల- రామకృష్ణాపూర్ నాచుపల్లి .గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. ప్రారంభించారు ఇ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ, ఎండి, ఆర్డీవో, స్పెషల్ ఆఫీసర్ కొడిమ్యాల తాసిల్దార్, కిరణ్ కుమార్ ఎంపీడీవో సరూప, ఏవో, ఆర్ ఐ, సంఘ అధ్యక్షులు బండ రవీందర్ రెడ్డి, మేనేని రాజనర్సింగరావు , సంఘ పి ఐ సి /డైరెక్టర్లు సావనపల్లి రమేష్, కడారి మల్లేశం, గోగూరి నాగభూషణ్ రెడ్డి, బండ నరసింహారెడ్డి, బండ మహేందర్ రెడ్డి, కంబల్ల ఐలయ్య, ఏఎంసీ ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి, ఏఈఓ, సివిల్ సప్లై ఫుడ్ ఇన్స్పెక్టర్ నాయకులు గుడి మల్లికార్జున్ రెడ్డి గోగూరి మహిపాల్ రెడ్డి పిడుగు ప్రభాకర్ రెడ్డి అనుమండ్ల అజయ్ రెడ్డి చిలువేరి నారాయణ వెల్ముల రాంరెడ్డి బండ ఆది రెడ్డి ఇతర నాయకులు రైతులు ఇతర అధికారులు, సంఘ సిబ్బంది పాల్గొనడం జరిగినది